Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

ప్రజాభూమి **కావలెను** ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్
95021 16677

విజయవాడ | సంపుటి:14 | సంచిక:69 | శనివారం | జులై 19, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vijayawada | Vol.No.14 | Issue No.69 | Saturday | 19 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

- ❖ఏపీలో పరిశోధనలు చేయండి -పెట్టుబడులు పెట్టండి
- ❖తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి
- ❖రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
- ❖గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ❖సదస్సులో ఇంధన రంగానికి చెందిన సీఈఓలు, ఎండీలతో సీఎం ముఖాముఖి
- ❖ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ.." గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది.




పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం.తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్ పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం.

మిగతా 2లో..

## నా నియోజకవర్గంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది: పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాం తంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు.

"గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.




### జగన్ కు తలకాయకు, మామిడికాయకు తేడా తెలియకుండా ఉంది: నిమ్మల రామానాయుడు




### జగన్ విషం చిమ్ముతున్నారు -పార్థసారథి

## వాణిజ్య చర్చల్లో భారత్ జాగరూకతతో వ్యవహరించాలి : రఘురామ రాజన్



న్యూఢిల్లీ : అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపే సమయంలో భారత్ మరింత జాగరూకతతో, తెలివిగా వ్యవహరించాల్సి వుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగానికి సంబంధించి చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారతదేశ ఆర్థిక వృద్ధి 6-7శాతం పరిధిలోనే స్థిరపడిందని, ప్రపంచ వాణిజ్య అనిశ్చితుల వల్ల కొంత శాతం ప్రభావితమయ్యే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయం వంటి కీలక రంగంలో వాణిజ్య చర్చలు చాలాకష్టమని తాను భావిస్తున్నానని అన్నారు. ప్రతి దేశం వ్యవసాయదారులకు అధిక మొత్తంలో సబ్సిడీ ఇస్తుందని, కానీ మన దేశంలో వ్యవసాయదారులు తక్కువగా ఉండవచ్చు, సబ్సిడీలు తక్కువగా ఉండవచ్చు. అదే సమయంలో దేశంలోకి అపరిమితంగా వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతైతే సమస్యలు సృష్టించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

## గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం నా బావను వెంటాడుతుంది



న్యూఢిల్లీ : మోడీ నేతృత్వంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నా బావ రాబర్ట్ వాద్రాను గత పదేళ్లుగా వెంటాడుతుంది అని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. వాద్రాకు సంబంధించిన రూ. 37.64 కోట్ల విలువైన 43 ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) జప్తు చేసిన తర్వాత గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం ఆయనను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వ చర్యను మంత్రగత్తె వేటగా రాహుల్ అభివర్ణించారు.

బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్న దుర్మార్గపు రాజకీయ ప్రేరేపిత వేధింపులకు వ్యతిరేకంగా తాను రాబర్ట్ వాద్రాకు, ప్రియాంక గాంధీకి తన పిల్లలకు అండగా నిలబడతానని చెప్పారు. ఏది ఏమైనా నిజం చివరికి బయట పడుతుందని రాహుల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

- ❖ఇటీవల అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియామకం
- ❖టీడీపీ ప్రాథమిక సభ్యతం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా
- ❖దివంగత సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన సీనియర్ నేత
- ❖విజయనగరం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం
- ❖కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు



న్యూఢిల్లీ : టీడీపీకి కేంద్ర మాజీ మంత్రి, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాజీనామా చేశారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం ఆయనను గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా చేశారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీలో ఎన్నో అవకాశాలు అందుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇన్ని అవకాశాలు కల్పించిన పార్టీకి, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవలే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తనకు గోవా గవర్నర్‌గా అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీకి పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా ఆయన టీడీపీ అధిష్ఠానాన్ని కోరారు.

మిగతా 2లో..



## మా మంచి ఎమ్మెల్యే..

(మత్తే బాబి ప్రజాభూమి స్పెషల్ కరస్పాండెంట్ ఏలూరు నుంచి)

ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గం ఎటువంటి అంచనాలు లేకుండా తొలిసారి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడమే కాకుండా తొలిసారి రికార్డ్ స్థాయి విజయం దక్కించుకున్నారు,అటు రాజకీయాలకు ఇటు ప్రజలు కూడా ఆయనకు ఏమి కొత్త కాదు...2014 ఎన్నికల్లో తన అన్న బడేటి కోటరామారావు (బుజ్జి) విజయం వెనుక ఎంతో కృషి చేసిన వ్యక్తిగా నిలిచారన్నది నిర్విధాంశం అని చెప్పుకోవాలి,అయితే అనుకోని రీతిగా తన అన్న బడేటి బుజ్జి అకాల మరణం అనంతరం బడేటి వంశ అభిమానులకు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,తనే ఒక దిక్సూచిగా నిలిచి నిరాడంబరుడుగా బరిలో దిగి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా 2024 ఎన్నికల్లో రికార్డ్ స్థాయి ఘనవిజయం సాధించిన వ్యక్తి పేద ప్రజల శక్తి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏలూరు నియోజకవర్గంలో తన ట్రేడ్ మార్క్ పనితీరును చూపిస్తూ.. నిత్యం ప్రజలు మధ్యనే ఉంటూ వారి ఆదరణ పొందుతున్నారు.

అన్నకు తగిన తమ్ముడుగా ఎమ్మెల్యే అంటే పది గంటల వరకు అందుబాటులోకి రారు, మూడు నాలుగు గదులు దాటి కలవాలి అనే పదానికి చరమగీతం పాడి ఉదయాన్నే 6 గంటల నుండి నియోజకవర్గం ప్రజలను కలుసుకుంటూ వారి యొక్క సమస్యల పట్ల శాశ్వత పరిష్కారం చూపెడుతూ బడేటి అంటే భరోసా అని చాటి చెప్తున్నారు. ఇవి కాకవికలాంగులకు ట్రై సైకిల్స్, పేద విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులకై లాప్ టాప్స్, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేస్తూప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే విధంగా ఏలూరు నియోజకవర్గ ఫ్రెండ్లీ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు.

మిగతా 2లో..

బడేటి అంటే
భరోసా అనే విధంగా..
ప్రజా ఆకాంక్షే తన పని తీరుగా...
నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ
అన్న బడేటి బుజ్జి ఆశయ సాధనగా..
ఫ్రెండ్లీ ఎమ్మెల్యే అనే పదానికి
నిర్వచనంగా...మళ్లీ మీరే ఎమ్మెల్యేగా
రావాలని అంటున్న నియోజవర్గ
ప్రజల మనిషి
బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పై
ప్రజాభూమి
ప్రత్యేక కథనం...



ప్రజాభూమి

## ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగింది : రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

"మరో పదేళ్లు ఈ పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటాడు. తెలంగాణలో ఈరోజు అందరూ బాగుపడుతుంటే ఇక మమ్మల్ని ఎవరు అడుగుతారని కేసీఆర్ దుఃఖపడుతున్నాడు. కానీ కేసీఆర్ శాపగ్రస్తుడు. నీ దుఃఖం పదేళ్ల వరకు అలాగే ఉంటుంది. ఆ దుఃఖం పెరిగి పెద్దదై.. భూతమై నిన్ను కబలిస్తుంది తప్ప నీకు విముక్తి లేదు కేసీఆర్, నీ కళ్ల ముందే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. ఆ బాధ్యత మేం తీసుకుంటాం" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే, ఆయన ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు.వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## భారత్ వాహనాలపై పన్నులు ఎందుకో చెప్పిన యూఎస్



ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మెజారిటీ దేశాలకు ట్రంప్ విధించే పన్నులు హాట్ టాపిక్ గా మారిన పరిస్థితి. ఇక ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్ వంటి దేశాలపై అమెరికా సుంకాల వ్యవహారం మరింత చర్చనీయాంశమైన విషయం. ఈ సమయంలో.. భారత వాహనాలపై పన్నులు ఎందుకు విధిస్తోంది ట్రంప్ అమెరికా తెలిపింది. ఈ మేరకు ప్రపంచ వాణిజ్య సంస్థకు వెల్లడించింది. అవును... భారత్ ఆటోమొబైల్, విడిభాగాలపై విధి స్తున్న పన్నులు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం రక్షణాత్మక వైఖరి కిందకు రావని అమెరికా చెప్పింది. ఈ పన్నులను తమ దేశ జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని మాత్రమే విధించినట్లు పేర్కొంది. అక్కడితో ఆగని అగ్రరాజ్యం.. వీటిపై ఎటువంటి ప్రతీకార సుంకాలు విధించడానికి భారత్ కు అవకాశం లేదని వెల్లడించింది.

ఈమేరకు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) కు వాషింగ్టన్ సమాచారం అందించింది. ఈ సందర్భంగా... ట్రంప్ తీసుకొన్న చర్యలు రక్షణాత్మక వైఖరి కాదని వెల్లడించింది. ఇదే సమయంలో... డబ్ల్యూటీవో అగ్రిమెంట్ ఆన్ సేఫ్ గార్డ్స్ కింద చేపట్టాల్సిన చర్యలను భారత్ పాటించడం లేదని అగ్రరాజ్యం ఆరోపించింది. అమెరికా అమెరికా సెక్షన్ 232 టారిఫ్ లను చర్చించదని తెలిపింది. ఈ వ్యవహారంపై భారత్ రియాక్ట్ అయ్యింది. ఇందులో భాగంగా.. తమకు టారిఫ్ లు విధించే హక్కు ఉందని తేల్చిచెప్పింది. దీంతోపాటు అమెరికా విధించిన అదనపు పన్నుల వల్ల దేశీయ ఆటోమొబైల్, విడిభాగాల పరిశ్రమకు హాని జరుగుతోందని పేర్కొంది. ఈ సందర్భంగా భారత్ కూడా కొన్ని రాయితీలపై సస్పెన్షన్ ప్రతిపాదనలను సిద్ధం చేసింది.కాగా... 2019లో కూడా అమెరికాకు చెందిన 28 ఉత్పత్తులపై భారత్ ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... యాపిల్స్, కెమికల్స్, బాధంపై ప్రతీకార సుంకాలు విధించింది. ఫలితంగా... ట్రంప్ కు మద్దతుదారులుగా ఉన్న రైతులపై వీటి ప్రభావం పడేలా భారత్ చూసుకొంది.

'టీఆర్‌ఎఫ్' ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా!: పహల్గాం ఉగ్ర దాడికి బాధ్యత వహించిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్‌ఎఫ్) విషయంలో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగ.. దీన్ని ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ సందర్భంగా స్పందించిన అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో... టీఆర్‌ఎఫ్ అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ముసుగు సంస్థ అని పేర్కొన్నారు.

ఈ పరిణామాలను భారత్ స్వాగతించింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ - అమెరికా బలమైన సహకారానికి ఇది మరో నిదర్శనం అని తెలిపింది. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'ను ఉగ్ర సంస్థగా ప్రకటిస్తూ అమెరికా విదేశాంగ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు తెలిపింది. ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించకూడదని తెలిపింది.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

మొదటిపేజీ తరువాయి

గ్రీన్ హైడ్రోజన్‌తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గ్రీన్ హైడ్రోజన్..గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఏపీ నిర్దేశించుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేధ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలు పై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూఏకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్ధ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# మా మంచి ఎమ్మెల్యే...

మొదటిపేజీ తరువాయి

ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి,పారిశుధ్య నివారణకు,ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయ పరుస్తూ వారిలో ఎటువంటి అమరికలు లేకుండా పనిచేస్తున్నారు,తెలుగుదేశం పార్టీలో ఎన్నికల ముందు మరియు తర్వాత జాయిన్ అయిన కొత్త కార్యకర్తలను,పాత కార్యకర్తలను కలుపుకుంటూ ముందుకు వెళుతూ మనమంతా ఒక పార్టీ, ముందు పార్టీ తర్వాత వ్యక్తిగత ప్రయోజనాలు అనే విధంగా అందరిలో ఒక సరికొత్త స్ఫూర్తిని నింపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచే శభాష్ అనిపించుకుంటున్నారు. కూటమి ఏర్పడకముందు వేర్వేరుగా పనిచేసిన తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల నాయకులకు తన గెలిచిన తర్వాత ఉమ్మడి కార్యచరణ చేస్తూ పదవుల కేటాయింపుల్లో సైతం సమన్యాయం చేస్తున్నారు,సామాజిక చైతన్యంలో భాగంగా అన్ని కులాలను అన్ని మతాలను కలుపుకుంటూ ముందుకు వెళుతున్న మా మంచి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మళ్లీ మీరే కావాలి అంటున్న ఏలూరు ప్రజల ఆకాంక్ష నెరవేరాలని ప్రజాభూమి సైతం ఆకాంక్షిస్తుంది

## వాణిజ్య చర్చల్లో భారత్ జాగరూకతతో వ్యవహరించాలి : రఘురామ రాజన్

మొదటిపేజీ తరువాయి

ఈ వారం ప్రారంభంలో వాషింగ్టన్‌లో భారత బృందం ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) కోసం ఐదవ రౌండ చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. భారతదేశంతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం అమెరికా ఇండోనేషియాతో ఖరారు చేసిన విధంగానే ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. ఇది భారత్‌కు ఇబ్బంది కరంగా మారవచ్చు. ఇతర దేశాల నుండి మన దేశంలోకి పాల ఉత్పత్తులను స్వాగతిస్తున్నామని చెప్పడం కంటే మనం చేయగలిగింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. వీటన్నింటి దృష్ట్యా భారత్ చాలా జాగ్రత్తగా, తెలివిగా చర్చలు జరపడం అవసరమని అన్నారు. ఈ విషయంలో మన దౌత్యవేత్తలు దానిలోనే నిమగ్నమై ఉంటారని ఆశిస్తున్నానని అన్నారు.వాణిజ్య అనిశ్చితులు ఎగుమతులు, పెట్టుబడులు రెండింటికీ ప్రతికూలంగా ఉన్నాయని అన్నారు. కానీ అమెరికా వంటి కొన్ని ఇతర దేశాలకు భారతదేశం ప్రత్యామ్నాయ మార్గంగా భావించేంత వరకు వాటిలో అవకాశాలు కూడా ఉన్నాయని గుర్తుంచుకోవాలని సూచించారు.

# టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు పంపించారు.ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం

అశోక్ గజపతి రాజు టీడీపీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలుపొందారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అశోక్ గజపతి రాజు తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఏపీ శాసనసభకు ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు. 1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కూడా విజయనగరం నుంచి విజయం సాధించారు. అయితే, 2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలయ్యారు. కానీ, 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా కూడా పనిచేశారు.

కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు

2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అశోక్ గజపతి రాజు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాణ శాఖ మంత్రిగా చేశారు. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అదే సమయంలో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు బరిలోకి దిగి ఓడిపోయారు. అయితే, 2024 ఎన్నికల్లో విజయనగరం నుంచి బరిలో దిగిన అదితి గజపతిరాజు విజయం సాధించారు.

## జగన్ కు తలకాయకు, మామిడికాయకు తేడా తెలియకుండా ఉంది: నిమ్మల రామానాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

2014లో జరిగిన రాష్ట్ర విభజన వల్ల ఏపీ చాలా నష్టపోయిందని... రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆ తర్వాత 2019 నుంచి 2024 మధ్య వైసీపీ పాలనలో అత్యంత దారుణంగా నష్టపోయిందని ఆరోపించారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం రక్షించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. పురాణాలలో రాక్షసుల నుంచి ప్రజలను కాపాడినట్టుగా... ఇప్పుడు వైసీపీ నుంచి ప్రజలను కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. జగన్ చేస్తున్న వ్యాఖ్యలను చూస్తే... ఆయనకు తలకాయకి, మామిడికాయకి తేడా తెలియకుండా ఉందని ఎద్దేవా చేశారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ రాయుళ్లను జగన్ పరామర్శిస్తున్నారని మండిపడ్డారు. వైనాట్ 175 అన్న జగన్ కు ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో చూశామని అన్నారు. జగన్ పాలనలో అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయారని గుర్తు చేశారు. మళ్లీ జగన్ అధికారంలోకి రాడన్న నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు తిరిగి ఏపీ వైపు చూస్తున్నారని అన్నారు. నాడు పోలవరం గురించి అర్థం కాలేదన్న వైసీపీ మంత్రులు... ఇప్పుడు పోలవరం గురించి మాట్లాడుతుండటం ఆశ్చర్యంగా ఉందని నిమ్మల ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. 2027 నాటికి పోలవరంను పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం హంద్రీనీవాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రాజెక్ట్ ను పూర్తి చేసి నీటిని విడుదల చేశామని చెప్పారు. సీడబ్ల్యూసీ అనుమతులతో త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టును ప్రారంభిస్తామని తెలిపారు. గోదావరి నుంచి ప్రతి ఏటా 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నా... జగన్ మాత్రం మిగులు జలాలు లేవని కామెంట్ చేయడం దారుణమని అన్నారు.

### మరో రెండేళ్లలో అరుదైన సూర్యగ్రహణం... 6 నిమిషాల పాటు అంధకారం!

యూరప్, ఉత్తర ఆఫ్రికా, మరియు మధ్యప్రాచ్యంలోని ప్రాంతాల్లో, 2027 ఆగస్టు 2న అద్భుతమైన సూర్యగ్రహణం సంభవించనుంది. ఈ 'గ్రేట్ నార్త్ ఆఫ్రికన్ ఎక్లిప్స్'గా పిలవబడే ఈ ఖగోళ దృశ్యంలో, చంద్రుడు సూర్యుని పూర్తిగా కప్పివేయనుండడంతో, భూమి 6 నిమిషాల 23 సెకన్ల పాటు అంధకారంలో మునిగిపోనుంది. ఇది 1991 నుండి 2114 వరకు భూమిపై కనిపించే అత్యంత సుదీర్ఘమైన సూర్యగ్రహణంగా నిలుస్తుంది, ఇది 100 ఏళ్లలో ఒక అరుదైన ఖగోళ సంఘటనగా నిలుస్తోంది.తేదీ, సమయం మరియు కనిపించే ప్రాంతాలు: ఈ సూర్యగ్రహణం అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా ప్రారంభమై, తూర్పు దిశగా యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం వైపు కదులుతుంది. గ్రహణం పూర్తి దృశ్యం (టోటాలిటీ) 258 నుండి 275 కిలోమీటర్ల వెడల్పు గల సన్నని బ్యాండ్‌లో కనిపిస్తుంది. దక్షిణ స్పెయిన్‌లోని కాడిజ్, మలాగా వంటి నగరాల్లో 4 నిమిషాలకు పైగా చీకట్లు అలముకుంటాయి.ఉత్తర మొరాకోలోని టాంజియర్, టెటౌవాన్, మరియు మధ్య ఈజిప్ట్‌లోని లక్సర్ సమీపంలో 6 నిమిషాలకు పైగా పూర్తి అంధకారం కనిపిస్తుంది. నైరుతి సౌదీ అరేబియాలోని జెడ్డా, మక్కా, యెమెన్, మరియు ఈశాన్య సోమాలియా ప్రాంతాలు కూడా ఈ గ్రహణాన్ని చూడగలవు. గ్రహణం భారత మహాసముద్రంలో ముగిసే ముందు చాగోస్ దీవులను దాటుతుంది.

## జగన్ విషం చిమ్ముతున్నారు: పార్థసారథి

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం :

ఏపీలో బాధ్యతారహితమైన ప్రతిపక్షం ఉండటం ప్రజలు చేసుకున్న దురదృష్టమని మంత్రి పార్థసారథి అన్నారు. విశాఖ పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు సహా అన్నింటిపైన జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. పోలవరంపై అబద్ధాలను ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం జరుగుతోందని వెల్లడించారు. డయా ఫ్రా వాల్‌ను ధ్వంసం చేసి పోలవరం ప్రాజెక్టు చుట్టూ గందరగోళం సృష్టించడం కోసం ప్రణాళిక బద్ధంగా ప్రయత్నం జరుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బాధ్యత కలిగిన నాయకుడు విద్వేషాలు రెచ్చ గొట్టి లబ్ధి పొందాలనేది దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని ఆరోపించారు. సినిమాలతో పోల్చి ప్రజా జీవితాలను గురించి మాట్లాడటం దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. "రప్పా రప్పా అని సినిమాలో ఉంటే దానిని అమలు చేస్తామని చెప్పడం మీ సంస్కృతికి నిదర్శనం.. అధికారులు, పోలీసులు పనిచేయకుండా డీ మొరలైజ్ చేయడం ద్వారా లబ్ధి పొందే ప్రయత్నం జరుగుతోంది. ఒక మీడియా సంస్థ నడుపుతున్న కుటుంబం నుంచి వచ్చిన జగన్.. మీడియాను టిష్యూ పేపర్ తో పోల్చడం చూస్తే వ్యవస్థలపై ఆయనకు ఉన్న గౌరవం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.. రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టి జగన్ రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నం చేస్తున్నారు.. జగన్ చెబుతున్నట్టు ప్రజల్లో వ్యతిరేకత నిజమైతే మేం తొలి అడుగు కార్యక్రమంలో 70శాతం ఇళ్లను ఎలా కవర్ చేయగలిగాం.. రాష్ట్రంలో పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ ఆలోచన. జగన్ తాటాకు చప్పుళ్లకు భయపడేవాళ్ళు ఎవరు లేరు.." అని మంత్రి పార్థసారథి వ్యాఖ్యానించారు.

## టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్‌ను తక్షణం అరెస్ట్ చేయాలి

### వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం :

మాజీ మంత్రి ఆర్కె రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్‌ను తక్షణం అరెస్ట్ చేయాలని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని వైయస్ఆర్సీపీ నగర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్లు దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మొత్తం మహిళా లోకాన్ని కించపరిచేలా మాట్లాడిన భానుప్రకాశ్ వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనితలు స్పందించాలని, అతడిని టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతో సామాన్య మహిళల నుంచి మాజీ మంత్రుల వరకు రక్షణ లేని పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలు దిగజారిపోయి నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి ఆర్కె రోజాపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ దారుణంగా వ్యాఖ్యలు చేశారు. మహిళలు అంటే టీడీపీ నేతలకు ఉన్న చులకనభావం ఎంతగా ఉందో దీనిని బట్టి అర్థమవుతోంది. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన గాలి భానుప్రకాశ్‌పై పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

# విశాఖలో 'స్పా'పై టాస్క్‌ఫోర్స్ దాడులు

- ఐదుగురు యువతుల్ని హెూంకు పంపించిన పోలీసులు
- విటుడుతో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సిబ్బంది

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



అసాంఘిక కార్యకలాపాలపై విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. స్పా ముసుగులో ఢిల్లీ సహా నార్త్ ఇండియన్ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంపై పోలీసులు దాడులకు ఉపక్రమించారు. సీఐ భాస్కరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ భరత్ తన సిబ్బందితో రామాటాకీస్ నుంచి సిరిపురం వెళ్లే దారిలో ఉన్న మినీ థాయ్ స్పా సెంటర్‌పై గురువారం రాత్రి ఆకస్మిక దాడులకు ఉపక్రమించారు. ముగ్గురు నార్త్ ఇండియన్స్ సహా విశాఖకు చెందిన మరో ఇద్దరు యువతుల్ని అదుపులోకి తీసుకుని రెస్క్యూ హెూంకు తరలించారు. ఆర్గనైజర్ రాజేష్ సహా విటుడ్ని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బెజవాడకు చెందిన ఈ స్పా సెంటర్ యజమానిపై కేసు నమోదు చేసినట్టు టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు తెలిపారు. విశాఖ మహా నగరంలో అసాంఘిక కార్యకలాపాల కట్టడికి సమాచారమివ్వాలని ఎస్ఐ భరత్ కోరారు. తనకొచ్చిన పక్కా సమాచారంతో భరత్ ఎస్ఐ రంగంలోకి దిగారు. త్రీటౌన్ పోలీసుల సాయం తీసుకున్నారు.

# కన్యాకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు





ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

విశాఖపట్టణం కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో శ్రావణమాసం పురస్కరించుకుని ఈనెల25 నుంచి సెప్టెంబర్ 22వ తేది వరకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అలయ సంఘ అధ్యక్షులు ఆరిశెట్టిదినకర్, కార్యదర్శి పెనుగొండ వెంకట కామరాజు ఒక ప్రకటన లో తెలిపారు. శ్రావణమాసంలో వచ్చే ఐదు శుక్రవారాల్లో అమ్మవారి మూలవిరాట్ కు ప్రాతఃకాల ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహిళలచే వివిధ అమ్మవార్ల స్తోత్ర పారాయణములు,సామూహిక చక్రసహిత కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు శ్రావణమాసం మొదటి శుక్రవారం 25వ తేది నాడు అమ్మవారికి ముత్యాల చీర అలంకరణ,మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, సామూహిక కుంకుమ పూజలు,రెండవ శుక్ర వారం సెప్టెంబర్ 1వ తేది నాడు అమ్మవారికి సువర్ణవస్త్రా లంకరణ మరియు మహిళల చే సామూహికంగా లలితా సహస్రనామ పారాయణ, చక్రసహిత పూజలుబీ మూడవ శుక్రవారం సెప్టెంబర్ 8వ తేది నాడు అమ్మవారికి పట్టు వస్త్రాలంకరణ, మరియు మహిళలచే సామూహికంగా లలితా సహస్రనామ పారాయణ, సామూహిక చక్రసహిత కుంకుమ పూజలు,నాల్గవ శుక్రవారం సెప్టెంబర్ 15 తేది నాడు అమ్మవారికి రజిత వస్త్రాలంకరణ,మహిళలచే సామూహికపారాయణములు, చక్రసహిత కుంకుమ పూజలు, ఐదవ శుక్రవారం సెప్టెంబర్ 22వ తేది నాడు అమ్మవారిని లక్ష్మీదేవి రూపంలో అలంకరించిన పిదప మహిళలచే సామూహిక లలితాసహస్ర నామ పారాయణ మరియు సామూహిక శ్రీచక్రసహిత కుంకుమ పూజలు నిర్వ హిస్తున్నట్లు మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బాదం నాగవెంకట కమలశ్రీ, సహాయ కార్యదర్శి కట్టమూరి ప్రసన్న తెలిపారు ఈ శ్రావణమాసం లో వచ్చే ఐదు శుక్రవారాల లోనూ నిర్వహించే సామూహిక కుంకుమ పూజలకు సంబంధించి పూజా సామగ్రి యావత్తూ దేవస్థానం వారు ఉచితంగా ఏ విధమైన రుసుం తీసు కోకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు శుక్రవారం నాడు దేవస్థానం అమ్మవారి సన్నిధిలో కమిటి సభ్యులతో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి దోమావెంకట బాలాజి కుమార్ మరియు ఉత్సవకమిటి ఉపసంఘం కార్యనిర్వాహక సభ్యులు, కడిమిశెట్టి దంతేశ్వరి, పాలూరి స్వర్ణలత, పూసర్ల అనిత మరియు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు నేతి శ్రీనివాసరావు, కట్టమూరి సూర్యనారాయణ, దుర్గా నూకేశ్వర రావు, పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దుర్గా సోమేశ్వర రావు, సుగ్గు శివకుమార్, పాలూరి వరప్రసాద్, వెదుళ్ళపల్లి శ్రీనివాస రావు, కల్లూరి సత్తిబాబు, పి. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం లోని ఆర్య వైశ్యులందరూ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కమ్మని కోరారు.

# ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి




89, 90 ,91 ,92 వార్డ్ ల వారీగా రెవెన్యూశాఖ , అధికారులు , జీవీఎంసీ అధికారులు , సచివాలయం సిబ్బంది పోలీస్ సిబ్బంది తో లిసమీక్ష సమావేశాలు నిర్వహిం చాడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో వార్డ్ నాయకులు రెవెన్యూ , సివిల్ సప్లై , రోడ్ నిర్మాణం , కాలువల సమస్యలను గణబాబు దృష్టికి తీసుకురాగాగణబాబు సమావేశంలో మాట్లాడుతూ లివార్డ్ లో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని , రెవెన్యూశాఖ కు ప్రజలు నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని , సివిల్ సప్లై సమస్యలలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జోన్ 8 కమిషనర్ హైమావతి, మండల తహశీల్దార్ రమేష్ టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ వాటర్ సప్లై డి ఈ వీరయ్య , కూటమి నేతలు లిబొడ్డెటి విజయ్ , బంగారు తులసిరామ్ , బాలసుబ్రహ్మణ్యం, దాడి రమేష్ నాయుడు , మూర్తి పట్నాయక్ , కంపర ఆనంద్ , యలమంచిలి ప్రసాద్ , బాలరాజేశ్వరరావు , నరవ అనూష , లత , సీతారాం , శరగడం అరుణ్ కుమార్ , కనకకుమార్ , నరేంద్ర , జీలని , దాడి సురేష్ గవ్వ భాస్కర్ ,మరియు రెవెన్యూ సిబ్బంది , జీవీఎంసీ సిబ్బంది , పోలీస్ అధికారులు , సివిల్ సప్లై సిబ్బంది, సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు , కార్యకర్తలు మహిళా నాయకులు మొదలగువారు పాల్గొన్నారు

# చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి మాతృవియోగం...

## మాతృమూర్తి లక్ష్మీ భారతి అమ్మ పార్టీవదేహానికి నివాళి అర్పించిన తుడా చైర్మన్..

ప్రజాభూమి, చంద్రగిరి

చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాతృ మూర్తి లక్ష్మి భారతి అమ్మ వయోభారంతో శుక్రవారం వైకుంఠ ప్రాప్తి పొందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కలిసి పాకాల మండలం పులివర్తి వారి పల్లికి చేరుకొని లక్ష్మి భారతి అమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పులివర్తి నాని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మి భారతి అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





# కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

**ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తాం**

**మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పై పన్ను రద్దు చేసాం**

**రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తామని తెలిపారు. శుక్రవారం అనంతపురంలోని గుత్తి రోడ్ లో ఉన్న లెగసీ డంపింగ్ యార్డ్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ రూ.12.217 కోట్లతో అనంతపురము క్లస్టర్ (6 యు ఎల్ బిలు)లో సున్నా అవశేషాలతో బయో-రెమిడియేషన్, బయో మైనింగ్ ద్వారా వారసత్వ వ్యర్థ భూముల పునరుద్ధరణ కార్యక్రమం)ను, అనంతపురం నగరపాలక సంస్థలో రూ. 1 కోటి 70 లక్షల సాధారణ నిధులతో రోడ్డు, కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాలను స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.లతో కలసి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ప్రారంభించి, లెగసీ డంప్ యార్డ్ ప్రాసెసింగ్ ను పరిశీలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్ లో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామన్నారు. అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2వ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారని, 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని పేర్కొన్నారు. అందులో భాగంగా పలుసార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వచ్చే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను తొలగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. 85 లక్షల టన్నుల్లో ఇప్పటివరకు 55 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని, ఇంకా రాబోయే మూడు నెలలలో 30 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం చెత్త పై పన్ను వేసింది కానీ.. చెత్త తొలగించలేదని, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పై పన్ను రద్దు చేశామన్నారు. .

# ప్రజా సంక్షేమం కూటమితోనే సాధ్యం

**-టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, టిడిపి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండలంలోని తూమకుంట పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటేనే సంక్షేమానికి మారుపేరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు గ్రామాల్లోని పార్టీ శ్రేణులు ముందుకు రావాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారందరికీ తప్పనిసరిగా అధిష్టానం గుర్తింపు ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ మండలం అధ్యక్షులు హెచ్ఎన్ రాము, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, శ్రీరాములు, ప్రదీప్, గ్రామ సర్పంచ్ చెక్కిరప్ప, టి జి నాగరాజు, మూర్తి, వేణు, నంజుండప్ప, ముద్దు, గ్రామ కమిటీ అధ్యక్షులు హరి రెడ్డి, సర్పంచ్ లు మంజునాథ్, హనుమంతు, రామకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అంజి, ఆంజనేయులు, ప్రకాష్, రామ చంద్ర, శంకర, మదన్ గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి, పాపన్న, బాబు, నారాయణప్ప, రామకృష్ణ, అశ్వత,ముస్తఫా, రషీద్, గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి, బాబు రెడ్డి, రామగిరి సూరి, ఆచారి, ప్రకాష్, నరేష్, గోపాల్, నాగ, రంగధామప్ప, అంజలి, రమేష్, శివతో పాటు టీడీపీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించండి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఎస్ డబ్ల్యూ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు తాండవిస్తున్నయన్నారు. శిథిలమైన భవనాల్లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదన్నారు. విద్యార్థులకు శుద్ధ జలాన్ని సైతం అందించలేని దుస్థితిలో సంక్షేమ వసతి గృహాలు ఉండడం బాధాకరమన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను వసతి గృహాల్లో కల్పించడంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్నూరు అంజి, మంజు, సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు కృష్ణ మన పరామర్శించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్పర్సన్ శ్రీమతి పి కృష్ణమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై తిరిగి ఇంటికి వచ్చిన సందర్భంగా ఆమెను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుస కున్న.వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు.కమలాపురం మాజీ శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి. ఆ తర్వాత.ప్రస్తుత రాజకీయాల గురించి వారిద్దరూ చర్చించుకోవడం జరిగింది. గత వైఎస్ కుటుంబంతో రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబంతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడుకోవడం జరిగింది . మీ అమ్మ ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగిందిఅదుపుతప్పి లారీ బోల్తా ఇరువురు మృతి ప్రజా భూమి ముద్దనూరు తాడపత్రి కడప జాతీయ రహదారిలో శుక్రవారం అదుపుతప్పి లారీ బోల్తా పడింది. లారీ డ్రైవర్ కమాల్ భాష(62) క్లీనర్ ఫక్రుద్దీన్(45) అక్కడికక్కడే మృతి చెందారు.ఎస్ ఐ మొయిద్దీన్ సమాచారం మేరకు బళ్లారి నుండి చెన్నై వెళ్తున్న %సూ,34,దీ%,8260, నెంబరు గల లారీ బళ్లారి నుండి చెన్నైకి వెళ్తుండగా 67 వ జాతీయ రహదారి సమీపంలో ఉన్న గంగాదేవి పల్లె ఓబులాపురం సమీపంలోనికి రాగానే డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు. వీరు ఇరువురు కర్ణాటక రాష్ట్రం బళ్ళారి కి సంబంధించిన వారుగా పేర్కొన్నారు. లారీ ఓనర్ అమీర్ ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గిరిమ్మ చెరువులో అక్రమ మట్టి తోలకాలు

**రాజకీయ నాయకుల అండదండలు పుష్కలం**

ప్రజా భూమి కామవరపుకోట



మట్టి తోలకాలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. ఏ గ్రామంలో చూసినా, ఏ పంచాయతీలో చూసిన, మట్టి తోలకాలే తోలకాలు. కామవరపుకోట మండలం ఈస్ట్ ఎడవల్లి లోని గిరెమ్మ చెరువు వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రింబవళ్లు యదేచ్ఛగా మట్టి తోలకాలు. దీనిపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ రాహుల్ ని వివరణ కోరగా మేము ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు మా స్టాఫ్ ని పంపిస్తానని తెలిపారు. రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉండడంతో మట్టి రాళ్లు రెచ్చిపోతున్నారు. మమ్మలను ఆపే అధికారులు ఎవరూ అంటూ పెట్రేగిపోతున్నారు. రాజకీయ నాయకులు అండ దండలతోనే ఇదంతా జరుగుతుందని ఈ ప్రాంత వాసుల ఆవేదన. మామూలు ఇచ్చాం, సందాలిచ్చాం మమ్మును ఆపే వాళ్ళు ఎవరు.ఎన్నో ఏళ్లగా నిరుపయోగంగా ఉన్న గిర్రెమ్మ చెరువు మాత్రం మట్టి రాయులకు వనరులుగా ఏర్పడింది. చుట్టుపక్కల గ్రామాలకు వ్యవసాయ నిమిత్తం కానీ, వ్యాపారి నిమిత్తం గాని, పరిశ్రమల నిమిత్తం గాని, మట్టి అవసరం ఉంటే గిర్రమ్మ చెరువు వారికి కల్పవృక్షంగా మారుతుంది. విచ్చలవిడిగా తవ్వకాలు నిర్వహించి సొమ్ములు చేసుకుంటున్న డెన్ రాయులకు నిలియంగా మారింది. ఏ ఒక్క సంవత్సరం వచ్చినా గిరిమ్మ చెరువు మీద ఆధారపడి లక్షలాది రూపాయలు దోసేస్తున్నారు. దివంగైతే నేత మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు అనేక వివిధ ప్రయాసలకు పడి ఎత్తు ప్రజలకు పథకం మంజూరు చేయించి, మెట్ట పొలాలకు నీరు అందించే విధంగా కృషి చేశారు. ప్రభుత్వం మారడంతో ఎత్తిపోతల పథకం నీరు కారిపోయింది. మట్టి రాయులకు మాత్రం బంగారు గనుల ఉపయోగపడుతుంది. అటువైపు కన్నెతి చూసి అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ లేకపోవడంతో వీరు ఆడిందాట పాడింది పాటగా సాగుతుంది. ఎవరైనాఏంటి అని అడిగితే మా వద్ద అన్ని పర్మిషన్ ఉన్నాయని దవాయిస్తారు. అధికారులు మాత్రం మేము ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదని, వారిపై చర్యలు తీసుకుంటామని తాటాకు చప్పుడు చేస్తారు. వాళ్లంతే మేము ఇంతే అనే విధంగా తవ్వకాలు సాగిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా గిర్రెమ్మ చెరువులోని అక్రమ తవ్వకాలు నిలిపివేసి ఆదుకోవాలని ఈ ప్రాంతపు వాసులు కోరుతున్నారు.

# 3 దశాబ్దాల సమస్య పరిష్కారం

ప్రజాభూమి, ముదిగుబ్బ



మరియు మండల కేంద్రంలో పలువురు రైతులకు చెందిన వ్యవసాయ భూమికి సంబంధించి మూడు దశాబ్దాలుగా నెలకొన్న దారి సమస్య శుక్రవారం పరిష్కారమైంది. ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆదేశాలతో ముదిగుబ్బ తహశీల్దార్ నారాయణస్వామి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, సర్వేయర్ సిబ్బంది, ముదిగుబ్బ పోలీసులతొ గత మూడు రోజులుగా ఆ ప్రాంత రైతులతో సమీక్షలు నిర్వహించారు. విలేజ్ సర్వేయర్లు రెండు రోజులుగా కొలతలు నిర్వహించి రైతులందరికీ ఆమోదయోగ్యంగా ఎంతో జటిలమైన సమస్యను పరిష్కరించారు. దీంతో ఆ ప్రాంత రైతులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జెసిపి యంత్రాలతో దారిని చదును చేసి రికార్డులలో అందుకు సంబంధించి వివరాలను పొందుపరిచి శాశ్వతంగా సమస్యకు అంతం పలకనున్నట్లు అధికారులు పేర్కొన్నారు

## శ్రీ లలితా పరమేశ్వర స్వామి వారికి ఆషాడ సారె సమర్పణ




ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోట గ్రామంలోని శ్రీ లలితా శ్రీ పీఠం నందు ఆషాఢమాసం సందర్భంగా గ్రామ రక్షణార్ధం, లోకకళ్యాణార్ధం శుక్రవారంనాడు అమ్మవారికి పోతవరం గ్రామస్తులు పులేశ్వర్రావు దంపతులు మరియు కామవరపుకోట గ్రామప్రజలచే కాకి.గోపాలం గృహం దగ్గర నుంచి మంగళవాద్యములు, జగన్మాత నామస్మరణ వేదమంత్రాల నడుమ ఊరేగింపుగా పసుపు కుంకుమ గాజులు వస్త్రములు పండ్లు మధుర పదార్ధములను (సారె) ను తీసుకోని వచ్చి శ్రీలక్ష్మీహయగ్రీవస్వామి సమేతంగా వేంచేసి ఉన్న శ్రీ లలితా పరమేశ్వరీ అమ్మవారికి సమర్పించారు.సుదర్శనం.దుర్గ బాబు శ్రీనివాసచార్యులు, అమ్మవారికి విశేష పూజలు చేసారు.అనంతరం భక్తులకు ప్రసాదంగా పసుపు కుంకుమ గాజులు ఇచ్చి తదుపరి అన్నప్రసాద వితరణ చేశారు.

## మొబైల్ షాపు విడిభాగాల దుకాణ యజమానులు, సిబ్బందిపై దాడులను అరికట్టాలి




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరులో రాజస్థాన్ కు చెందిన మొబైల్ ఫోన్ విడిభాగాల షాపుల పై ఏలూరు నగరానికి చెందిన మొబైల్ షాపుల యజమానులు, రాజస్థాన్ వర్కర్ ల పై ఏలూరు కు చెందిన కొంతమంది మొబైల్ షాపుల వ్యాపారులు చేస్తున్న దాడులను నిరసిస్తూ మొబైల్ ఫోన్ విడిభాగాల షాపుల యజ మానులు శుక్రవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు,గతం లో జరిగిన దాడుల పై సెల్ ఫోన్ విడిభాగాల యజమానులు తమకు రక్షణ కల్పించాలని పోలీస్ లను ఆశ్రయించినట్టు తెలిపారు,అప్పట్లో రెండు వర్గాలను కూర్చో బెట్టి ఎవరి వ్యాపారాలు వాళ్ళు చేసుకునే విధంగా సెటిల్ చేసుకున్నామని సెల్ ఫోన్ విడిభాగాల యజమానులు మీడియాకు తెలిపారు,ఐతే కొంత మంది వ్యక్తులు తమ షేపుల పై దాడుల పరంపర మళ్ళీ కొనసాగిస్తున్నారని దీని పై తమకు తమ వ్యాపారాలకుతమ దగ్గర పనిచేసే వర్కర్ లకు రక్షణ కల్పించి తమ వ్యాపారాలను సజావుగా చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సెల్ ఫోన్ విడి భాగాల షాపుల యజ మానులు ధర్నా చేశారు,అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసినట్టు వ్యాపారులు తెలిపారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన ఎం పి పి కారం లక్ష్మి




ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని గుర్రంపేట గ్రామంలో ప్రజలు మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ వెట్టి.లక్ష్మి తక్షణమే స్పందించి తమ నిధులతో మోటారు వేయించి పైప్ లైన్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించారు, అట్టి మోటారు ను శుక్రవారం సర్పంచ్ వెట్టి. లక్ష్మి, ఎం పి పి కారం.లక్ష్మి లు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. మోటారు వేసి నీటి ఎద్దడి ని తీర్చినందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మండల కార్యదర్శి, శ్రీరామగిరి సర్పంచ్ పులి. సంతోష్ కుమార్, నాయకులు పంకు.సత్తిబాబు, కారం. సుందరయ్య, పొడియం. శ్రీరామూర్తి, గుండిపూడి.లక్ష్మణ్ రావు, కమ్మచిచ్చు. సత్యనారాయణ, సీరపు. తాతబాబు, కుంజ. కన్నయ్య, ఆత్మకూరి. కాంతారావు,నాళ్ళారాపు.ప్రకాష్ రావు, గ్రామస్థులు మొట్టుమ్. గంగరాజు, కారం. లక్ష్మయ్య, కారం. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆలోచన వాణిజ్య పరంగా కన్నా, ఎదుటి వారి ఆకలి తీర్చడం మీదే ఉంటుంది: ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

దెందులూరు గ్రామంలోని స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వద్దకు సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చే చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజల ఆకలని తీర్చడం కోసం కేవలం పది రూపాయలకు వెజ్ బిర్యానీ అందిస్తున్న రైతు వీరమాచినేని శివాజీని దెందులూరు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఆయన అందిస్తున్న వెజ్ బిర్యానీ కూడా స్వయంగా రుచిచూసిన దెందులూరు ఎమ్మెల్యే అతి తక్కువ ధరలో పేదల ఆకలి తీర్చాలని, అది కూడా ఆర్గానిక్ చేసినటువంటి బియ్యాన్ని ఉపయోగిస్తూ అందించడం నిజంగా ఎంతో అభినందనీయమని, ఇటువంటి రైతులందరికీ కూటమి ప్రభుత్వం మరింత అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు.

## కోట మండంలో 24 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 25.50 లక్షల చెక్కులు పంపిణీ

ప్రజా భూమి , కామవరపుకోట

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సాయం అందుతోందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. శుక్రవారం చింతలపూడిలో ఎమ్మెల్యే కార్యాలయంలో కామవరపుకోట మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రోషన్ లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో 24 మంది లబ్ధిదారులకు రు. 25. 50 లక్షల అమౌంట్ చెక్కులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ ( హరిబాబు ) సర్పంచ్‌లు పసుమర్తి పార్థసారథి బాబు, గోరింక దాసు, కంఠమనేని అంజిమూర్తి, రేగుంట సురేష్, వేముల హనుమంతరావు పాల్గొన్నారు.



## బాబు షూరిటీ మోసం గ్యారంటీ :13 నెలల్లో 54 హత్య లు జరిగాయి

### కన్వీనర్ విజయరాజు



ప్రజా భూమి, కామవరపుకోట

బాబు షూరిటీ, మాసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా, చింతలపూడినియోజకవర్గం, కామవరపు కోట మండలం రామన్న పాలెం గ్రామ పంచాయితీ లో కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతల పూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు బాబు షూరిటీ మోసం గ్యారెంటి కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ రికాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో అనే బృహత్తర కార్యక్రమంను వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన 420 పైగా హామీలు ప్రజలకు గుర్తు చేస్తూ, వాటిని ప్రభుత్వం అమలు చేసే విదంగా ఒత్తిడి తీసుకు రావడం, అలాగే కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకి వివరించి, వారిని చైతన్య పరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా అన్ని చేశామని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం అన్నారు.. ఎన్నికల ముందు కూటమి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు తో ఉన్న బాండ్స్ ఇచ్చి ఆ బాండ్స్ లో రాబోయే 5 సంవత్సరాలు లో సూపర్ సిక్స్ పథకాలు వల్ల లక్షల రూపాయిలు లబ్ది చేకూరాపోతుంది అంటూ టీడీపీ కార్యకర్తలు ప్రజలను నమ్మించి మాది కూడా బాధ్యతని నమ్మబలికి వారు సైతం సంతకాలు చేసి ఓట్లు దండుకొని వాడ దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న సామెత చందంగా అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచారు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో 54 మంది దళితుల పైన హత్యలు జరిగాయి అన్నారు, రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదని, ఇది దళిత వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శిం చారు. బలహీన వర్గాల ప్రతినిధిగా ఉన్న జడ్పీ చైర్పర్సన్ హారిక గారిపై గుడివాడ లో టిడిపి గుండాలు చేసిన దాడి యావత్తు మహిళాలోకం పై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇటువంటి దాడులు ప్రజాస్వా మ్యంలో ఆక్షేపణీయమని ప్రభుత్వాలు ఇటువంటి చర్యలు నిరోధించకుండా ప్రోత్సహించడం చాలా దారుణం అని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత దళిత బడుగు బలహీన వర్గాలకు రక్షణ లేదని విజయరాజు ఘాటుగా విమర్శించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త ప్రతి గడపకు వెళ్లి ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు గుర్తు చేస్తూ వారు చేసిన మోసాన్ని తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కే రామకృష్ణ మాజీ సొసైటీ అధ్యక్షులు గుర్రాల రవికుమార్ , కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్, వైసీపీ సీనియర్ నాయుకులు ఉప్పలపాటి మోహనరావు , గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ రహదారులకు భూసేకరణ చేసి నిర్మాణాలు వేగవంతం చెయ్యాలి

### ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు మనస్సు పెట్టి పని చేసి లక్ష్యాలను అధిగమించాలి.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జాతీయ రహదారులకు, ఇండస్ట్రియల్ పార్కులకు భూసేకరణ,నిర్మాణాలు వేగవంతంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి సంయుక్తంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులకు భూసేకరణ వేగవంతం చేసి నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు వాడుకులోకి తీసుకురావాలన్నారు. టెండర్ల ప్రక్రియ పనులు పూర్తి చేసి పనులు మొదలు పెట్టాలని సూచించారు. కోర్టు కేసులు పెండింగులుపై ప్రత్యేకదృష్టి పెట్టి కేసులు పరిష్కారం అయ్యేలా చూసి అభివృద్ధి పనులకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబధించి రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను జిల్లా కలెక్టరు ఆదేశించారు.మిగిలిన జాతీయ రహదారులకు సంబంధించి త్వరగా భూసేకరణ చేసి నిర్మాణ దారులకు స్వాధీనం చేయాలని ఆదేశించారు.మిగిలిన రైతులను సమన్వయంచేసి భూమి సేకరించి సకాలంలో నష్టపరిహారం అందించి రహదారి నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

**ఎంఎస్ఎంఈ పార్కులకు ఈ నెల చివరినాటికి భూ సేకరణ పూర్తి చెయ్యాలి: జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**

ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామివేత్తను రూపొందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'వన్ ఫ్యామిలీ... వన్ ఎంటర్ప్రెన్యూర్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిలో నిలిపేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు నిర్మాణాలు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. నియోజకవర్గాలు వారీగా భూసేకరణ పనులను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలవరం నియోజకవర్గంలో తాడువాయి గ్రామంలో 30 ఏకరాలు భూమికి ప్రపోజల్స్ వెనువెంటనే పంపించాలని ఆదేశించారు.ఇండస్ట్రియల్ పార్కులు వస్తే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు మెండుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని తెలియజేయాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టరు బచ్చు స్వరణ్ రాజ్,జంగారెడ్డి గూడెం ఆర్డీవో యం.వి.రమణ,జాతీయ రహదారులు అధికారులు, సంబంధిత అధికారులు, తహశీల్దార్లు,కాంట్రాక్టర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) శతవార్షికోత్సవాలు విజయవంతం చేయండి

### రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23,24,25




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్న ఈ సందర్భంలో రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలులో జరుగుతున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలిపారు. రాష్ట్రంలో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలు పై మహాసభలలో చర్చించి, రానున్న మూడు సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన, ప్రజా సమస్యల పైన చేపట్టబోయే పోరాటాలపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం బాడిశ రాము అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం సిపిఐ శ్రేణులు ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఈనెల 5, 6, 7 తేదీలలో చింతలపూడిలో సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదంగా జరగడానికి కృషి చేసిన జిల్లాలోని పార్టీ శాఖలు, వర్షాల కారణంగా వాతావరణం సహకరించక పోయిన మహాసభల ఆహ్వాన సంఘం వారు చింతలపూడి మండల సిపిఐ సమితి సభ్యులు విశేషంగా శ్రమించి మహాసభలను విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు. ఒంగోలులో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం కావడానికి ఏలూరు జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ , సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, యు హేమ శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కారం ధారయ్య, జెవి రమణ రాజు, రెడ్డి శ్రీనివాస్ డాంగే, కొన్ని లక్ష్మయ్య, నిమ్మగడ్డ నరసింహ, వర్క శ్యామల, తొర్లపాటి బాబు పాల్గొన్నారు. సిపిఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మన్నవ కృష్ణ చైతన్యను, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బండి వెంకటేశ్వరావును, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజను, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ ను ఏలేరుపాడు మరియు కుక్కునూరు మండలాలకు చెందిన జిల్లా కార్యవర్గ సభ్యులు సత్కరించారు.

## ఉండాలా వెళ్లాలా? ఉంటే ఎలా బ్రతకాలి? సందిగ్ధంలో ముంపు బాధితులు




ప్రజాభూమి, వేలేరుపాడు

రానున్న గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని, ఉండాలో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల అర్థం కాని అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడటం ముంపు గ్రామాల ప్రజల వంతు అయింది. ఈ విధంగా వేలేరుపాడు మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలైన రుద్రం కోట, రేపాక గుమ్ము, తాటుకూరు గొమ్ము, నడిమిగుమ్ము కాలనీ, తిర్లాపురం ,నార్లవరం, చిగురుమామిడి తదితర గ్రామాలలోని ప్రజలు మనోవ్యాధనకు గురవుతున్నారు. ప్రతి ఏటా వరదలు రావడం గృహాలతో పాటు గృహ ఉపకరణ సామాగ్రిని నష్టపోవడం జరుగుతుంది. ఈ విధంగా ఆర్థికంగా నష్టపోతున్న తాము ముందుగా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలంటే అక్కడ గృహాలు లేవు! ఉన్న గృహాలకి వసతులు లేవు! అన్న ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఎన్నో కొన్ని ఖరీదైన సామాగ్రిని సురక్షిత గ్రామాలలోని గృహాలను అధ్యక్ష తీసుకొని అక్కడ కు భద్రపరచుకోవటం జరుగుతుందని, వరదల అనంతరం మునిగిపోయి చల్లాచెదురైన గృహాలను మరమ్మతులు చేసుకొని మరల ఇక్కడికి తెచ్చుకోవడం ఆనవాయితీగా వస్తుందని వాపోతున్నారు. ఈ రెండు మూడు నెలలు ఉన్న సామాగ్రిని వాడుకునే పరిస్థితి లేక ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఫ్రిజ్లు కూలర్లు ఏసీలు ఫ్యాన్లు వంటివి సురక్షిత ( ప్రా ం తా ల క ు తరలించటంతో ఇక్కడ ఉక్క పోత, దోమపోటుకు గురి అయ్యి అనేక రకాల వ్యాధులను భరించాల్సి వస్తుందని వాపోవటం వీరివంతయింది.అరకొర పరిహారాలతో వెళ్లలేక, ఉండలేక ఇబ్బందులను పడుతున్నాము. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు తమ ఇబ్బందులను గమనించి తమకు అందాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, గృహ నష్టపరిహారాలు, పునరావాసంలో గృహాలు, వసతులు వంటివి కల్పించి శాశ్వతంగా తమను తరలించాల్సి ఉందని వేడుకుంటున్నారు. ఈ విషయంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని మొరపెట్టుకోవటం ముంపు గ్రామాల ప్రజలవంతయింది. ఈ పరిస్థితుల్లో ఏవిధంగా ముంపు గ్రామాల ప్రజలను ఆదుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## ట్రాఫిక్ నిబంధనలపై కళ్లచెర్వులో అవగాహన



ప్రజా భూమి ,కామవరపుకోట

ప్రయాణికులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని తడికలపూడి ఎస్సై చెన్నారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎస్సై మండలంలోని కళ్లచెర్వు సెంటర్లో పలువురు వాహనదారులను ఆపి రికార్డులు సరిగా లేని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాల్సిన రికార్డుల గురించి వివరించడంతో పాటు హెల్మెట్ ప్రయాణం సురక్షితం అని తెలిపారు. ఎస్సైతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన నాయకులు ఇచ్చిన సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హామీ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం పెద శంకర్ల పూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ఎన్ డి ఏ కూటమి శ్రేణులకు ప్రజలకు శుక్రవారం అందుబాటులో ఉన్నారు. ఈ నియోజవర్గంలోని రౌతులపూడి శంఖవరం ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలకు చెందిన అనేక గ్రామాల చెందిన నాయకులు,ప్రజలు వారి గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే సత్య ప్రభ ను కలిసి, వారి సమస్యలను తెలుపుకున్నారు.ఆ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అలాగే కొందరు ఎమ్మెల్యే సత్యప్రభ ను కలిసి వారి సమస్యలు తెలియజేసి, వాటి పరిష్కరించాలని కోరుతూ, వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సత్య ప్రభ వారికి హామీ ఇచ్చి పంపారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి...

### ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన సదస్సు.

### కమిషనర్ ఎం సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై పై అవగాహనని ఏలేశ్వరం నగర్ పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి ఎం ఎస్ ఎస్ సభ్యులకు, వార్డు సచివాలయాల అధికారులకు ఆర్పి లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం కింద లబ్ధిదారులకు 78 వేల రూపాయలు సబ్సిడీలు కూడా అందజేస్తుందని ఆయన తెలిపారు అంతేగాక బ్యాంకు నుండి తక్కువ వడ్డీతో రుణాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా తాము విద్యుత్తును సౌర శక్తి ద్వారా పొందడమే కాకుండా తిరిగి విద్యుత్ శాఖకు మిగిలిన కరెంటును గ్రిడ్డు కి అందజేయడం ద్వారా ఆ ఆ శాఖ తిరిగి లబ్ధిదారునికి బ్యాంక్ అకౌంట్లో యూనిట్ కి రెండు రూపాయల 30 పైసలు వంతెన జమ చేస్తుందని వివరించారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా విద్యుత్ వాడకం తక్కువ రేటుకే లభిస్తుందన్నారు. నగర పంచాయతీ పరిధిలో ఉన్న 20 వార్డులలో ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయాల నుండి కార్యదర్శులు సిబ్బంది పట్టణంలో ప్రతి వార్డులో తిరిగి లబ్ధిదారులకు కరపత్రాల ద్వారా వివరించడమే కాకుండా వాటి ప్రయోజనాల గురించి వివరిస్తారని కమిషనర్ ఎం సత్యనారాయణ వెల్లడించారు. ఈ సదస్సులో వార్డు సచివాలయాలల్లో పనిచేసే కార్యదర్శులు వీఆర్వోలు ఆర్పీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

### ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా

## ఎన్నికైన సూతి కి శుభాకాంక్షలు చెప్పిన పలువురు ఎన్డీఏ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా ఎంపికైన ఏలేశ్వరం మండల టిడిపి సూతి బూరయ్యను శుక్రవారం మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు తోపాటు పలువురు కూటమి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కిర్లంపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి కిర్లంపూడి



కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కిర్లంపూడి మండలం జగపతినగరంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి కిర్లంపూడి టౌన్ నాయకులు చదరం చంటిబాబు,గుడాల శ్రీలత రాంబాబు,తూము కుమార్,కుర్ల చినబాబు,కాళ్ళ వెంకటేష్,మద్దాల మణికంఠ స్వామి,ఆళ్ల శ్రీమన్నారాయణ తదితరుల ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఇంటింటికీ తిరిగి ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎమ్మెల్యే నెహ్రూ పంపిణీ చేస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు,యువనేత నారా లోకేష్ ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు,వీరంరెడ్డి కాశిబాబు, కంచుమర్తి రాఘవ,బొదిరెడ్ల సుబ్బారావు,బొడ్డేటి సుమన్,ఎడ్ల మురళీకృష్ణ,గండే రాయుడు, బేతాళ బాబ్జి తదితరులు పాల్గొన్నారు

ఎన్ ఎన్ పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

## ఇంటింటి కి తిరిగి ప్రచారం చేసిన ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టిన ఎన్ ఎన్ పట్నం ప్రజలు

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా.

ప్రజా భూమి రౌతులపూడి

సుపరిపాలన – తొలిఅడుగు పేరిట నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో శుక్రవారం రౌతులపూడి మండలం, ఎన్ ఎన్ పట్నం గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మహిళలు ఎదురెళ్లి హారతులిచ్చి స్వాగతం పలికారు. ఇప్పటి వరకూ ఎవ్వరూ కూడా ఎన్నికలలో తప్ప తరువాత మా ఊరికి వచ్చేవారు కాదని, మా బాగోగులు పట్టించుకుంటున్న ఎమ్మెల్యే మీరేనమ్మా అంటూ ఆప్యాయంగా హత్తుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఈ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాలు పంచి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ పాలన బావుందని, మాకు అన్ని పథకాలు అందుతున్నాయని చెప్పారు. కొన్ని స్థానిక సమస్యలైన మంచినీటి కుళాయిలు లేవని చెప్పగా వాటిని త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు అలాగే అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.





## గోకవరంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట





ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోకవరం మండలం గోకవరం గ్రామంలో శుక్రవారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పామ్ ఆయిల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో గ్రామం లోని రైతులకు పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సంఖ్యలో పామ్ ఆయిల్ పంట సాగు చేసే నియోజకవర్గంలో జగ్గంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉంటుందని, ఇక్కడి రైతులు పామ్ ఆయిల్ సాగులో చాలా అనుభవం కలిగిన వారిని తెలియచేసారు. మిగిలిన రైతులు కూడా పామ్ ఆయిల్ సాగు చేస్తూ మంచి ఆదాయం పొందాలని ఆకాంక్షించారు. పామ్ ఆయిల్ పంట రైతులకు 100 సంవత్సరాలు పలశయం ఇచ్చే పంట అని, రాబోవు కాలంలో గోకవరం మండలంలో నీటి పారుదలకు సంబంధించి భూపతిపాలెం, ముసురిమిల్లి, సురంపాలెం ప్రాజెక్ట్ లను అనుసంధానం చేస్తామని తద్వారా నీటి సమస్య లేకుండా చేస్తామని తెలియజేశారు. పెద్దాపురం ఫ్యాక్టరీ పరిధిలో రైతులు అందరూ మంచి సదుపాయాలు పొందుతున్నారని చెప్పారు. పతంజలి సంస్థ ప్లాంటేషన్ విభాగాధిపతి అయిన వి పట్టాభిరామి రెడ్డి, ప్రసంగిస్తూ పతంజలి యాజమాన్యం ఎల్లప్పుడూ రైతు శ్రేయస్సునే కరుకుంటుందని, రైతులకు సేవ చేయటంలో లాభాపేక్షకు పోకుండా ఎన్నో నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని తెలియజేశారు. ఈ పంట వలన రైతులు ఆర్దికంగా సుస్థిరత సాధించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న ప్రతి రైతు విదేశీ మారకనిల్వలు కాపాడుతూ దేశానికి సేవ చేస్తున్నారని చెప్పారు. జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జునరావు ప్రసంగిస్తూ దేశంలో పామ్ ఆయిల్ సాగులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుందని, ఈ పంట వల్ల చాలా మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ రాయితీలను గురించి వివరించారు. దేశంలో పామాయిల్ వినియోగంలో పోలిస్తే పండించే పంట 25%కు మించట్లేదని అందువలన పామ్ ఆయిల్ పంట అవసరం దేశానికి ఎక్కువగా ఉందని తెలియజేశారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏఎస్ ప్రకాష్ ప్రసంగిస్తూ పామ్ ఆయిల్ తోటల సాగులో గోకవరం మండలం లోని రైతులు అత్యధిక సంఖ్యలో ఆసక్తి చూపిస్తున్నారని, అధిక సంఖ్యలో రైతులు 30 నెలలకే గెలలు కొడుతున్నారని, క్రొత్త విధానాలు అవలంబించడం, సాగులో యాంత్రీకరణ పద్దతులు తీసుకురావటం వలన రైతులు అత్యధిక ఆదాయం పొందుతున్నారని మరియు ఇక్కడి సారవంతమైన నేలలు పామ్ ఆయిల్ పంటకు అత్యంత అనుకూలంగా ఉంటాయి అని చెప్పారు అదేవిధంగా పామ్ ఆయిల్ పంట అందరి రైతులకు అనుకూలమైన పంట అని, మన సంస్థ పరిధిలో అర్ధ ఎకరా రైతు నుండి 100 ఎకరాలు పైబడి సాగు చేస్తున్న రైతులు ఉన్నారని తెలియజేశారు. హార్టికల్చర్ అధికారి శ్రీమతి %శ్రీ% రిని గారు మాట్లాడుతూ కోరుకోడ, గోకవరం మరియు సీతానగరం మండలలో 150 హెక్టార్లలో పామ్ ఆయిల్ మొక్కలు ప్రస్తుత 2025 – 26 సంవత్సరంలో నాటి ఉన్నారని, ప్రభుత్వం1 హెక్టార్లలో మొక్కలు కు 29000 రూపాయలు, ఎరువులు రూపంలో మొదటి నాలుగు సంవత్సరాలకు 21000 రూపాయలు అందచేస్తున్నదని మరియు అంతరపంటల రూపంలో మరియొక 21000 రూపాయలు అందచేస్తోందని చెప్పారు. వివిధ రకములైన ప్రోత్సాహకాలు మరియు సూక్ష్మ సేద్యం లో ఇస్తున్న రాయితీలు గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా డ్రిప్ ద్వారా తోటకు ఎరువులు పెట్టుట వలన ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో గోకవరం విశాల సహకార పరపతి సంఘం గాజింగం సత్యనారాయణ, జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భారత్,పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ డీఎస్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ కె కార్తీక్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి డి ఉమామహేశ్వరరావు , ఫీల్డ్ సూపర్వైజర్ ఎస్ శివ, పతంజలి కంపెనీ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో పామ్ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలంలోని జే కొత్తూరు,రాజపూడి మరియు రామవరం గ్రామాలలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో సమావేశము పంచాయతీ కార్యాలయంలో నిర్వహించినట్లు సిడిపిఓ పూర్ణిమ తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచ్ చైర్పర్సన్ గా, మహిళా పోలీసు కన్వీనర్ గా 11 మంది సభ్యులతో కలిగిన విసిపిసి కమిటీ వారితో మూడో శుక్రవారం ది 18.07.2025 న సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో ఉన్న తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత గ్రామస్థాయి కమిటీ అధికారులు అందరికీ ఉందని తెలియజేశారు. బాల్య వివాహాలు గురించి విస్తృతంగా గ్రామస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని బాలల స్నేహపూర్వక కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రతినెల మొదటి శుక్రవారం మరియు మూడవ శుక్రవారం గ్రామస్థాయిలో సర్పంచి అధ్యక్షతన సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. బాల్యవివాహాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వం నుండి పొందే పథకాలు రద్దు చేయడంజరుగుతుందన్నారు.బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. స్కూల్ హెచ్ఎం లకు స్కూల్ స్థాయిలో ఉన్న కౌమార దశ బాలురు బాలికలు 11 – 14 సంవత్సరాల వయసు మరియు 15 –18 బాలురు ప్రతి గ్రూపులో 20 నుంచి 25 మంది సభ్యులుగా ఉంచి బాలుర తో ఏర్పాటు చేసిన గ్రూప్ ను యువ (%ఎశీఋ%) గ్రూపుగాను బాలికలు తో ఏర్పాటు చేసిన గ్రూప్ ను శక్తిగ్రూపుగా పేరు పెట్టాలని అన్నారు. గవర్నమెంట్ స్కూల్, కాకుండా ప్రైవేట్ స్కూలు తోపాటు కాలేజీలో కూడా ఏర్పాటు చేయాలని అన్నారు వీరికి చదువు, ఆరోగ్యం, న్యూట్రిషన్, రుతుక్రమం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాలు, యోగ, సెల్ఫ్ డిఫెన్స్ మొదలగు వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సూపరవైజర్ అమ్మాజీ, సునీత స్కూల్ హెడ్ మాస్టర్, పంచాయతీ సెక్రటరీ,మహిళా పోలీస్, వల్ల హెల్త్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం మొదటి వార్షిక మహోత్సవం...

### ఏలేశ్వరం పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వస్తువులు వాడకం నిషేధించాలి..

### ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మండల కేంద్రమైన ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక విజయ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం మొదటి వార్షిక మహోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ సకిరెడ్డి విజయబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ సఖి రెడ్డి విజయబాబు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇప్పటివరకు నేను చేసే కార్యక్రమాలకు సహకరించిన పట్టణ ప్రజలకు,సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి వెంకట సూర్య థియేటర్ వరకు మొక్కలు నాటి వాటి యొక్క పరిరక్షణ బాధ్యతను కూడా తానే తీసుకుంటానని తెలిపారు అంతే కాకుండా పట్టణంలోని ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ వస్తువులను వాడడం నిషేధించాలని, పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ కాలనీలో వీధులను మొక్కలతో నింపి వాటి యొక్క బాధ్యతను తీసుకుంటానని ఆయన ప్రకటించారు .ఈ కార్యక్రమంలో సమావేశంలో కౌన్సిలర్, మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నేత అలమండ చలమయ్య, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి కార్యదర్శి గోళ నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాస చక్రవర్తి,సంఘ సభ్యులు జ్యోతుల నాగ శ్రీనివాస్, వరుపుల చిట్టిబాబు, తాళ్లూరు గొల్లాజీరావు,పూరా నాని,ఆక్సిలియన్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీల,పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ,కర్రోతు సత్యనారాయణ,దువ్వ సూరిబాబు,రౌతు సహదేవుడు,నర్ల చిదంబరం,నారాయణ రావు,చెందువోలు రాజా, ముద్రగడ వీరేంద్ర తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ వినోద్ మిశ్రా జిల్లా విస్తృత స్థాయి సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా జిల్లా కమిటీ విస్తీతస్థాయి సమావేశం లింగంపర్తి పార్టీ కార్యాలయం వద్దగండేటి పెద నాగమణి. అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రధానంగా. ఏలేశ్వరం మండలం. జె అన్నవరం. తిరుమలి గ్రామాలలో. దళితులకు భూదాన బోర్డు వారు పట్టాలు ఇచ్చినప్పటికీ. ప్రభుత్వ మండల అధికారులు. భూమి అప్పగించడంలో నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని. అలాగే ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 2017 సంవత్సరంలో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు 260 మందికి. వై ఆర్ సి భాధిత పిల్లలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని హైకోర్టుడైరెక్షన్ ఇచ్చినప్పటికీ. జిల్లా కలెక్టర్ ఆర్డిఓ మండల తాసిల్దార్ కాలయాపన చేస్తూ ఇప్పటికి ఇండస్థలాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించలేదని తెలిపారు. ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ . ఏ పాలక పార్టీ అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. ప్రజలకు బూటకపు కబుర్లు తప్ప మరేమీ లేదని.సూపర్ సిక్స్ పదకాలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేయడం తప్ప. రైతంగానికి. రైతులకు ప్రభుత్వ భరోసా మాయమై పోయిందని. మహిళలకు 1500 రూపాయలు ఏమైందని. ఉచిత బస్సు ప్రయాణం గాలిలో కలిసిపోయింది అని. ఈ సందర్భంగా కోసిరెడ్డి గణేశ్వరరావు అన్నారు

పోరాటం ద్వారానే. మన హక్కులను సాధించుకోగలుగుతామని. పాలక ప్రభుత్వాలు మనకు ఏదో. సంస్కరణ పథకాల ద్వారా ఉపాధి కల్పిస్తారు అనేటువంటిది వట్టి బూటకమని. అయన అన్నారు రమణయ్యపేట నుండి. జే అన్నవరం. వరకు. పది సంవత్సరాల నుండి చెడిపోయిన రోడ్డు గుంతలతో ప్రమాదాలకు గురవుతున్న. ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అధికారులు. ఎందుకు పట్టించుకోవటం లేదు ఆ రోడ్డు కాంట్రాక్టు. ఆ రోడ్డు సొమ్ము దోసుకుపోయాడా కారణం

అధికారులు కానీ ప్రజాప్రతినిధుల ఎందుకని ఈ విషయాన్ని పట్టించుకోవటం లేదు అర్థం కావటం లేదు. గణేష్ అన్నారు మండల రెవెన్యూ అధికారులు సమస్యలు పట్టించుకోకపోవడం కోర్టు ధిక్కారణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని.అధికారులు చేస్తున్న నిర్లక్ష్యాన్ని తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రజా ఉద్యమాల ద్వారానే మా సమస్యను పరిష్కరించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా మహిళా సంఘం నాయకులు గుమ్మడి పాదాలమ్మ కందుల వరలక్ష్మి గిరిజన సంఘం నాయకులు స్వాములకోసల నాగులపల్లి సంకురు. దుమ్మేటి లక్ష్మి. వల్లి కొండలరావు కందుల కృపా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టిన స్కూల్ బస్సు తప్పిన పెనుప్రమాదం



ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు సమీపంలో ములికిపల్లి వద్ద మామిడికుదురుకు చెందిన దీప్తి పాఠశాల బస్సు శుక్రవారం కరెంటు స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం రెండు ముక్కలైంది. ప్రమాదం సమయంలో విద్యార్థులు బస్సులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తరుచు ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నప్పటికి సంబందిత అధికారులు ఏ విధమైన ముందు జాగ్రత్తలు తీసుకొనక పోవడం పై స్థానికులు విమర్శిస్తున్నారు.

## గురుకులపాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలి మంత్రికి వినతి పత్రం

ప్రజాభూమి అమలాపురం



డా,బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా పి గన్నవరం నరేంద్రపురం గురుకులపాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నామన రాంబాబు గురువారం సాయంత్రం ఆరుగంటలకు పాఠశాలను సందర్శించిచారు. ఈ సందర్భంగా మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అద్యక్షులు కోరుకొండ జాన్ వారికి వినతి పత్రం సమర్పించారు. పాఠశాలలో విద్యార్థులకు ఉన్న సమస్యలు ప్రదానంగా వంట శాల ప్రక్కన మురుగు వాడకం నీరు గంజి నీళ్లు వెళ్లే మార్గం లేఖ బోజనశాల ప్రక్కనే నిల్వ ఉండి దుర్వాసన వస్తు ఈగలు దోమలు చేరడం వల్ల విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మురుగు నీరు వెళ్లేందుకు పైపు లైను ద్వారా దగ్గరలో ఉన్న మురుగు కాలువకు మల్లించాలని పాఠశాల భవనములు చుట్టూ ఉన్న ప్రహరీగోడ ఎత్తు పెంచాలని పిల్లలు ఆడుకోవడానికి గ్రౌండ్ బాగుచేయించి అనువైన వాతావరణం కల్పించాలని ఇంటర్ పదవ తరగతి విద్యార్థులకు మంచాలు ఏర్పాటు దోమల మెస్ లు మరియు ప్యాన్ లు ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల ఆవరణలో బారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాబిఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఎంపి హరీష్ మాధురి కి వినతి పత్రం అందజేసారు వినతి పత్రం పరిశీలించిన మంతి అన్ని సమస్యలు తొందరలోనే పరిష్కరిస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో డిసిఒ శైలజ ఎస్సీ కార్పొరేషన్ ఈడి సత్యవతి,తహసీల్దారు పల్లవి ప్రిన్సిపాల్ వేణు ఉండ్రు శ్రీరామారావు నక్కా సునీల్ సంసాని పెద్దిరాజు నక్కా వీరవెంకటసత్యనారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను సందర్శించండి: అధికారులకు ఆర్డిఓ అఖిల

ప్రజాభూమి,రామచంద్రపురం.



డివిజన్ పరిధిలో గల వసతి గృహాలను సందర్శిస్తూ ఉండాలని అధికారులకు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల సూచించారు. ఈ మేరకు ఆర్డిఓ కార్యాలయంలో శుక్రవారం డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఆర్డీవో అఖిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాటి స్థితిగతులు పరిష్కారంలో జాప్యానికి గల కారణాలు సమావేశంలో చర్చించారు. అనంతరం డివిజన్ పరిధిలో గల వసతి గృహముల స్థితుగతులుపై చర్చించి తహసిల్దార్, ఎంపీడీవోలు, వసతి గృహములను ఒక సారి సందర్శించాలని ఆర్డీవో అఖిల ఈ సందర్భంగా సూచించారు .ఈ సమావేశంలో డివిజన్ స్థాయి తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీసు శాఖ అధికారులు, ఎస్సీ ,ఎస్టీ,నాయకులు డివిఎంసి మెంబర్లు , సాంఘిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ?తదితరులు పాల్గొన్నారు

## ఏలేశ్వరం లోని పురుగుల మందు ఎరువుల దుకాణం పై ఆకస్మికంగా విజిలెన్స్ దాడులు

### ఒక దుకాణంపై కేసు నమోదు

### విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ శివరామకృష్ణ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయశాఖ మరియు విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నాణ్యతను తనిఖీ చేసే బాగంగా ఏలేశ్వరం మండలంలో లింగపర్తి గ్రామంలో గల శ్రీ కనకమహాలక్ష్మీ ఎరువులు, జనరల్ స్టోర్స్ వ్యాపారం నిర్వహిస్తున్న ఎరువులు విత్తనాలు, పురగు మందులను ఆకస్మికంగా తనికీలు నిర్వహించారు , వారి తనిఖీల్లో ఎరువులలో నిల్వల వత్యాసాలను గుర్తించి, సరియైన ఫా మ్ '%ా%' లు లేవని నిర్ధారించి 15,63,200 రూపాయల విలువ గల స్టాకు 66.5 మెట్రిక్ టన్నులు ను తదుపరి ఆదేసాలు వచ్చే వరకూ సరుకు అమ్మరాదని సూచించారు. అలాగే1,18,513 రూపాయల స్టాకు 15.725 మెట్రిక్ టన్నుల నందు వ్యత్యాసాలకు గాను సదరు డీలరు పై 6ఏ కేసు నమోదు చేశారు సరియైన పీసీలు లేని కారణంగా పురుగు మందులకు సంబంధించి 2,12,100 రూపాయల విలువైన 128 లీటర్ల పురుగు మందుల అమ్మకాలను నిలిపి వేయడమైనది. ఈ తనికీలో వ్యవసాయశాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు సాంసి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ శివ రామకృష్ణ , మండల వ్యవసాయ అధికారి నరసింహం, వ్యవసాయ విస్తరణ అధికారి సత్యదుర్గ, రాజకుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని రంగల్లో ప్రణాళిక అభివృద్ధి చేయడమే లక్ష్యం

### కొత్తపేటలో పర్యటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....

### ముఖ్య ప్రణాళిక అధికారి సిపిఓ

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ 2047 లో భాగంగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం మురళీకృష్ణతో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చర్చించారు. విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు మురళీకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే పలు ప్రాంతాలను పరిశీలించారు. కొత్తపేట పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయం, సచివాలయాలు సమీపంలోని ప్రాంతాలను వారు పరిశీలించారు. త్వరలోనే నియోజకవర్గంలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసి, ప్రజల సంక్షేమం కోసం పథకాలు మరియు ప్రణాళికలను రూపొందించి,రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## టూరిజం అభివృద్ధికై స్థల సేకరణ: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది మినీ హార్బర్ అభివృద్ధి, టూరిజం అభి వృద్ధికై అడ్వెంచర్ బోటింగ్ యాక్టివిటీ కొరకు స్థల సేకరణ కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఆయన అంత ర్వేది సముద్ర ముఖద్వారం వద్ద బోట్లో ప్రయాణించి మినీ ఫినిషింగ్ హార్బర్ కార్యకలాపాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ ఫిషింగ్ హార్బర్ నిర్వహణకు రాష్ట్ర ప్రభు త్వం 14 మంది సభ్యులతో కూడిన నిర్వహణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిం దన్నారు. ఇటీవల కమిటీ సభ్యులతో ఏర్పా టుచేసిన సమావేశంలో పూర్తిస్థాయి హార్బర్ నిర్వహణకు మౌలిక వసతులు కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని కమిటీ సభ్యులు సూచించడం జరిగిందని ఈ నేపథ్యంలో మినీ ఫిషింగ్ హార్బర్ ను క్షేత్రస్థాయిలో పరిశీలన అధ్యయనం చేయడానికి స్థానికంగా అధికారుల బృందంతో విచ్చేయడం జరిగిందన్నారు. మినీ ఫిషింగ్ హార్బర్ ద్వారా ఆక్షన్ హాలు అద్దెలు, ల్యాండింగ్ చార్జీలు ఇతరత్రా ఆదాయాలను పరిగణనలో తీసుకుని. నివేదిక రూపొందించడం జరిగిందని ఈ యొక్క ఆదాయ వనరుల ను పరిగణనలో తీసుకొని దశలవారీగా హార్బర్ కు పూర్తి స్థాయి వసతులను నిర్వహణ కమిటీ సభ్యుల సారధ్యంలో కల్పించడం జరుగుతుందన్నారు. స్థాని కంగా మడ అడవులు పరి రక్షణ చర్యలను ఆయన బోట్లో పయనించి పరిశీ లించారు. తుఫాన్లు విపత్తులు ప్రభావాన్ని తగ్గించేందుకై ఈ మడ అడవుల పరిరక్షణ చ ర్యలను సమర్థవంతంగా బలోపేతం చేయాలని అటవీశాఖ అధికారులు ఆదేశించారు. అంతర్వేది బోటింగ్ సర్వీసెస్ అధారిటీ వారు బోటింగ్ ఆక్టివిటీ కొరకు టెండర్లు వేసి ఉన్నా రని ఆ మేరకు స్థానికంగా సాధ్యసాధ్యాలను బేరీజు వేస్తూ తదుపరి స్థల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉంద న్నారు. అదేవిధంగా గోదావరి నదిలో బోటులో ప్రయాణిస్తూ లక్ష్మీనరసిం హస్వామి గుడి వెనుక బాగాన ఉన్నా రక్తతుల్య కాలువను పరిశీలించారు. దిండి పర్యాటక రిసార్ట్స్ నుండి బోటులో అంతర్వేది రక్తతుల్య కాలువ పర్యాటకులు భక్తులు చేరుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేలా ఓటింగ్ యాక్టివిటీ పై అధ్యయనం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా నరసాపురం నుండి కూడా పర్యాటకులు, భక్తులు అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేలా ఓటింగ్ యాక్టివిటీ కి కూడా ఆస్కారం ఏర్పడుతుంద న్నారు. అంతర్వేది పెర్రి పాయింట్లు ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా పేదల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీలో ఉన్న సమస్యల పైన రెవెన్యూ అధికారులతో చర్చించారు. స్థానికంగా ఉన్న గోదావరి రక్షణ రెవి ట్మెంట్ గోడ స్థితిగతులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మాధవి, పర్యాటక రంగ అభివృద్ధి శాఖ ప్రాంతీయ సంచాలకులు పవన్ కుమార్ జిల్లా పర్యాటక అధికారి అన్వర్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు వర్ధన్, అటవీ రేంజ్ అధికారులు, అంత ర్వేది ఓటింగ్ సర్వీసెస్ కంపెనీ ప్రతినిధి పొన్నాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎ పి పబ్లిక్సర్వీస్ కమీషన్కంప్యూటర్ బెస్ట్ రాత పరీక్ష కు అన్ని ఏర్పాట్లు : జెసి టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన కంప్యూ టర్ బేస్డ్ రాత పరీక్ష డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాల జీ కళాశాల మరియు స్థానిక భట్లపాలెం బి వి సి ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాం తి వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు రాత పరీక్ష నిర్వహణకు సంబం ధించి వివిధ శాఖలతో సమన్వయ కమిటీ సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాకు సంబంధించి 386 మంది ఈ యొక్క రాత పరీక్షకు హాజ రుకానున్నారని వీరిలో శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీ లో 206 మంది హాజరు అవుతారని, భట్లపాలెం ఇంజనీరింగ్ కళాశాల నందు 180 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు వెరసి జిల్లా వ్యాప్తంగా 386 మంది హాజరుకానున్నార న్నారు. ఈ యొక్క రాత పరీక్ష ఈనెల 20వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి సా యంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఉప తాసిల్దార్ గోపాలకృష్ణ బి వి సి ఇంజనీరింగ్ కళాశాలలో ఉప తాసిల్దార్ సుబ్రహ్మణ్యేశ్వర రావు లైజ న్ అధికారులుగా వ్యవ హరించాలన్నారు. కళాశాలలను సందర్శించి ఆన్లైన్ రాత పరీక్ష నిర్వహిం చేందుకు కంప్యూటర్లు సిద్ధంగా ఉన్నది లేనిది ముందస్తు పరిశీలన చేయాలన్నారు. ఏపీఈపీడీ సీఎల్ ఇంజనీర్లు నిరంత రాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్లు చర్యలు గైకొనా లన్నారు. అదేవిధంగా సి సి టీవీ సర్వైలెన్స్ కనెక్షన్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు స్థానిక ఆర్డిఓ వారు పోలీస్ శాఖ సమన్వయంతో పరీక్ష సమయాలలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతోపాటు శాంతి భద్రతల పరిరక్షణ ,పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఎటు వంటి జిరాక్స్ షాపులు తెరవ కుండా మూయించి వేయాలన్నారు. రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పారదర్శ కంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి సమ న్వయం వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, డిఎంహెచ్వో ఎం దుర్గారావు దొర , మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.

## ఇచ్చిన హామీలను మరచిన కూటమి ప్రభుత్వం:వైఎస్సార్ సీపి కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్.

### కాజులూరులో వైసిపి మండల సమావేశం.

ప్రజాభూమి,కాజులూరు.





ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత అమలు చేయ కుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని వాటి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిచేయాలనీ వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కాజులూరులో వైసీపీ మండల అధ్యక్షులు పిల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన అంబేద్కర్ భవన్లో బాబూ ష్యూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండల స్థాయి వైఎస్ఆర్సిపి శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్ హాజరైయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలిపేందుకే బాబూ షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అమలు సాధ్యం కానీ హామీలను ఇచ్చిన ప్రజలను మోసం చేస్తుందని, రాష్ట్రంలో అరాచకపు పాలన సాగిస్తోంద న్నారు. ప్రభుత్వం చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసేందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈ కార్యక్రమానికి పిలుపు నిచ్చారన్నారు. బాబూ ష్యూరిటీ మోసం గ్యారెంటీకార్యక్రమం ద్వారా ప్రభుత్వ మోసాన్ని అన్ని గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కుడిపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు, కొప్పుల సత్తిబాబు,ఎంపీపీ మాత భారతి మురళి, యాళ్ళ సత్తిబాబు, చిన్నారి,పితాని సుబ్రహ్మణ్యం, పోతురాజు బాబూరావు,పార్టీ కి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు అనుబంధ విభాగ అధ్యక్షులు, పార్టీసీనియర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..

### గ్రామస్థాయి నుండి వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి.

### ఏలేశ్వరంలో వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం.

### ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్పీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ కళ్యాణ మండపంలో ఏలేశ్వరం మండల రూరల్ వైఎస్ఆర్సిపి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఇప్పటినుండి కష్టపడితే వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయవచ్చని ఆయన అన్నారు. అలాగే కార్యకర్తలు కష్టనష్టాల్లో ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని, ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందని పక్షంలో సంబంధిత అధికారులు వద్దకు నేరుగా వచ్చి సమస్య పరిష్కరించే వరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,గొల్లపల్లి కాశీ విశ్వనాథం, సి రాయవరం సర్పంచ్ గుమ్ములూరి వెంకటరమణ,బిసెట్టి అప్పలరాజు,ఓలేటి చంటిబాబు,కాలే సత్తిబాబు,సఖిరెడ్డి బుజ్జి, పసల నాగేశ్వరరావు,గుమ్ములూరు పద్మరాజు,ములగపాటి రమేష్,గోళ్ల నాగేశ్వరరావు,ముద్రగడ వీరేంద్ర,మహిళా అధ్యక్షురాలు దేవి,కొప్పున రాజశేఖర్ తదితర వైసిపి కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తోలకాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో రెవెన్యూ అధికారుల ఆకస్మిక తనిఖీలు

### పలు వాహనాలు జెసిబి ను సీజ్ చేసిన అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా, కొండగుంటూరు గ్రామ పరిధిలో గల ప్రభుత్వ భూములలో సర్వే నెంబర్:642 నందు జరుగుచున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై శుక్రవారం జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, డి .ఫణి భూషణ్ రెడ్డి గారు మరియు వారి క్షేత్ర స్థాయి సిబ్బంది,రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అధికారులు అక్రమ త్రవ్వకాలలో పాల్గొన్న ఒక టాటా హిటాచి పొక్లైన్ ను మరియు గ్రావెల్ లోడు కలిగిన మూడు టిప్పర్లను సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకొను పర్యంతం స్థానిక రెవెన్యూ అధికారి, కొండగుంటూరు వారికి స్వాధీనపరచడమైనది. అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు చేపట్టిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొనబడతాయని అధికారులు తెలిపి యున్నారు. తనిఖీలో మైనింగ్ శాఖ అధికారులైన అసిస్టెంట్ జియోలజిస్ట్ జి.విఘ్నేశ్వరుడు, రాయల్టీ ఇన్స్పెక్టర్ డి.జ్యోతిర్మయి, టెక్నికల్ అసిస్టెంట్ కె.మనీషా మరియు రెవెన్యూ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంభ గ్రామ రెవెన్యూ అధికారి( కొండగుంటూరు) తదితరులు పాల్గొన్నారు.

## సూపరిపాలనకు ఏడాది కార్యక్రమం విజయవంతం : స్వామిరంగారెడ్డి,

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకుసూపరిపాలకు తొలిఅడుగు కార్యక్రమం లింగారెడ్డిపల్లి గ్రామంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి స్వామి రంగారెడ్డి గ్రామప్రజాలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన ప్రజా సంక్షేమలన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే కార్యకర్తల కృషి ఫలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు నీటిసంఘము ప్రసిడెంట్ చిన్న రంగారెడ్డి,గోడి వినొద్ రెడ్డి, పాలకొలను రామసుబ్బారెడ్డి బసిరెడ్డి వెంకరరెడ్డి, పోకల వెంగయ్యా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లపై దాడి చేయడం హేయమైన చర్య: డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




డాక్టర్లపై దాడి హేయమైన చర్యని పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో వైద్యులపై దాడులు ఎక్కువవుతున్నాయి. దాడులు చెసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఏ డాక్టర్ పేషెంట్ ను చంపాలని చూడరని లాస్ట్ స్టేజీలో వచ్చినప్పుడు మానవత్వంతో వారిని వైద్య సహాయం అందిస్తామని పేర్కొన్నారు. వారు మరణిస్తే డాక్టర్లపై దాడి చేసి ఆసుపత్రిని ధ్వంసం సరైన పద్ధతి కాదన్నారు. మహబూబ్ నగర్ లో చివరి స్టేజి లో ఉన్న క్యాన్సర్ పేషెంట్ ని అడ్మిన్ చేసి చనిపోయాక దాడి చేయడం సరికాదన్నారు. అలాగే గతంలో పోరుమామిళ్ల మండలం రామయ్య పల్లె రామయ్య అనే పేషెంటు గంట హాస్పిటల్ లో చేరి గుండె నొప్పితో చనిపోతే డాక్టర్ ఇచ్చిన ఇంజక్షన్ వల్ల చనిపోయాడని హాస్పిటల్ పై దాడి చేశారని గుర్తు చేశారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో గుండె నొప్పితో చనిపోయాడని ఇంజక్షన్ వల్ల కాదని రిపోర్టు వచ్చిందన్నారు. డాక్టర్లు ప్రతి ఒక్కరికి ప్రాణం పోసి కనిపించే దైవాలు వారిపై దాడులు చేస్తే ఏ ఒక్క వైద్యుడు సీరియస్ కేసులను స్వీకరించాలంటే ఆలోచన చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ బాలకృష్ణారెడ్డి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మృదుల, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ జనార్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పులివెందులకు చేరుకున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం

ప్రజాభూమి, పులివెందుల



శ్రీ భగవాన్ సత్యసాయి శతాబ్ది ఉత్సవాలలో భాగం గా ఆయన శాశ్వత సందేశాలను దేశ వ్యాప్తం గా ప్రజల్లోకి తీసుకువెళ్లేం దుకు ఏర్పాటు చేసిన శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథం శుక్రవా రం పులివెందులకు చేరుకుంది. ఈ సందర్భంగా పులివెందుల భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి పూలంగళ్ళ మీదుగా కొత్త ఆర్టీసీ బస్టాండ్ వరకు రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవం లో సత్యసాయి సేవా సమితి మహిళ సభ్యులు కలశములు చేత పట్టుకొని రథోత్సవంలో పాల్గొన్నా రు. ప్రపంచ శాంతి కోసం, శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శాశ్వత సందేశాలను వివరిస్తూ పట్టణంలో రథోత్సవాన్ని నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు తెలిపారు.అలాగే ఈ రథోత్సవం లో బాలవికాస్ కోలాటం చిన్నారులు నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని కొన్ని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును కలగనున్నట్లు విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు 3/11 కేవీ ఉలిమెళ్ళ సబ్ స్టేషన్ నుండి ఉలిమెళ్ల ఫీడర్ . 33/11 కెవి నల్లపురెడ్డిపల్లి సబ్ స్టేషన్ నుండి వాటర్ వర్క్ ఫీడర్ (నల్లపురెడ్డి పల్లి) 33/11 కేవీ కదిరి రోడ్డు సబ్స్టేషన్ నుండి కనంపల్లి, వెంకటాపురం ఫీడర్ పరిధిలో చెట్లు కొట్టు కార్యక్రమం వున్నందున ఈ సమయములో విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలగనుందని, కావున వినియోగదారులు,రైతులు సహకరించాలని కోరారు.

## సత్యసాయి బాబా రథోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె




పుట్టపర్తి సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదినోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. నవంబర్ 23వ తేది సత్య సాయి బాబా 100వ జయంతి ఉత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో గండి రోడ్డు నుండి షిర్డీసాయి బాబా మందిరం వరకు రథోత్సవం నిర్వహించారు. మహిళలు పట్టణ పురవీధుల్లో హారతులు పట్టారు.సత్యసాయి జెండాలతో రథోత్సవం సాయిబాబా నామస్మరణతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో సత్యసాయి బాబా సేవా సమితి జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, వేంపల్లె కన్వీనర్ సాయినాథ్, సమితి సభ్యులు గోవర్ధన్, శివరంజని, నాగసుధా,రాధాకృష్ణ, శివ కిరణ్, శంకరయ్య, సాయిరాం తదితరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖాంబరిఅలంకారంలో శ్రీ వాసవి మాత భక్తులకు దర్శనం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆషాఢ మాసం శుభ సందర్భంగా వాసవి మాత శుక్రవారం సాయంకాలం శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది వాసవి కన్యకా పరమేశ్వరి వడిబియ్యం సారెమహిళలు ఆనందంగా సమర్పించారు మహిళలతో సహస్రనామ కుంకుమార్చన జరిపించారు రాత్రి 9 గంటలకు తీర్థ ప్రసాదం వినియోగం జరిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు.

## మానవత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం - మానవత చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈనెల 20, ఆదివారం ఉదయం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి సౌజన్యంతో కీళ్లు, ఎముకలు, నరాలు, ఊపిరి తిత్తులు, చెవి, ముక్కు, టైఫాయిడ్, మలేరియా స్త్రీ సంబంధిత వ్యాధులు, యూరాలజీ తదితర సంబంధిత ఆరోగ్య సమస్యలపై ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మరిన్ని వివరాలకు 9494577620, 9502485242 నెంబర్ లకు సంప్రదించాలని కోరారు.

## కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలుస్తాం: వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి

### వైయస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా

ప్రజాభూమి పోరుమామిళ్ల :





చంద్ర బాబు నాయుడు మానిఫెస్టో (రీ కాల్ మానిఫెస్టో) గుర్తు చేస్తూ పోరుమామిళ్ల చిత్ర ఫంక్షన్ హాల్ లో పోరుమామిళ్ల మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి పాల్గొని అనంతరం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబు సూపర్ సిక్స్ అని ఎన్నికలు ముందు ఊదరకొట్టి ఇప్పుడు హామీలు నెరవేర్చకుండా పూటకో ఒక అపద్ధం చెప్తూ ప్రజలను మోసం చేయడం జరిగింది. బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అని చెప్పి ఇప్పుడేమో బాబు సూరిటీ మోసం గ్యారంటీ లాగ అయి పోయింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాళ్లపల్లె నరసింహులు, రాజీవ్ భాష, చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, తులసి సురేష్ ,మాజీ జెడ్పిటిసి శారదమ్మ, పార్టీజిల్లా మహిళ విభాగ ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ, సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి , నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షు పొదిలి మస్తాన్ మనీ, మాజీ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్ , స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ షఫీ, పార్టీ నాయకులు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సులువుగా ఇంటి నిర్మాణాల అనుమతులు

ప్రజాభూమి, పులివెందుల





రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన భవన నిర్మా ణ అనుమతుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలు ప్రకారం అతి సులువుగా ఇంటి నిర్మాణాల అనుమతులు పొందవచ్చని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు.శుక్రవారం మున్సిప ల్ కార్యాలయంలోని సభా భవనంలో కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బిల్డర్లు, ఎల్టిపిలు,టౌన్ ప్లానింగ్ సిబ్బందితో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఇటీవల జారీ చేసిన భవన నిర్మాణ అనుమతుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలు గురించి స్వీయ ధృవీకరణ పథకము ద్వారా అతి సులువుగా ఇంటి నిర్మాణాల అనుమతులు పొందవచ్చని, మున్సిపా లిటీ లో లైసెన్స్ కలిగిన సాంకేతిక నిపుణులను కలిస్తే పని పూర్తయినట్లేనని, కార్యాలయల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన అవసరం లేదని, ఇల్లు, భవనం నిర్మించాలనుకుంటున్న ఖాళీ స్థలం ఫోటో, దస్తావేజులు, వాటి లింక్ డాక్యుమెంట్లు, ఈసీ, ఖాళీ స్థలానికి చెల్లిస్తున్న పన్ను రసీదు, ఎల్పీలు అడిగిన వివరాలు, దస్తావేజులు అందించి, వాటిపై సంతకాలు చేసి, ఫీజులు చెల్లిస్తే డిపిఎంఎస్ పోర్టల్ లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు కాపడతాయన్నారు. భవన యజమానులు ప్లాన్ ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలని, ఉల్లంఘ నలు చేపట్టిన భవన యజమానుల పై పట్టణ పరిధిలో ఎవరైన అనుమతి పొందకనే భవన నిర్మా ణం చేపట్టిన యెడల వారు చట్టప్రకారం శిక్షార్హులు అని,అనుమతి లేని లేఔట్లలో ప్రజలు ఎవరు ప్లాట్లు కొనవద్దని, అలా కొన్న ప్లాట్లకు ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని, అలాంటి లేఔట్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయ డం కుదరదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు టౌన్ ప్లానింగ్ అధికారు లు సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో 121సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆషాఢమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని నూట ఇబ్బంద్రు నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు శాకాంబరీ దేవిగా అలంకరించామని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయం అమ్మవారికి వేద మంత్రాలతో పంచామృతాఅభిషేకం, కుంకుమార్చన, నివేదన, మంత్రపుష్పం,మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అనంతరం కర్నాటక నుండి ప్రత్యేకంగా తెప్పించిన పండ్లు, కూరగాయలతో అమ్మవారిని శాఖంబరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, మహిళా మండలి, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. అనంతరం కళాశాల సిబ్బందితోఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ బయట బస్సు స్టాప్ ఏర్పాటు చేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని విద్యార్థులు కోరారు. ఇందుకు స్పందిస్తూ ఆయన తప్పకుండాఏర్పాటు చేస్తానని విద్యార్థులకుహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల రాఘవరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## చెత్త ట్రాక్టర్లను తొలగించాలి- పంచాయతీ ఈఓకు వినతిపత్రం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక ఉర్దూ పాఠశాలల వద్ద గ్రామ పంచాయతీకి సంబంధించిన చెత్త ట్రాక్టర్లను తొలగించాలని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ తో కలిసి పంచాయతీ ఇఓకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల వద్ద చెత్త ఎత్తే ట్రాక్టర్లను నిలబెట్టడం వల్ల వచ్చే విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. దీంతో పాటు వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వీటిపై దృష్టి సారించాలని కోరారు. రానున్న వర్ష కాల దృశ్య మురికి కాలువల శుభ్రత, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు పీరుభాష, గౌస్, షఫీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం ఫోటో ఉండాలి

### జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, చక్రాయపేట



ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటో కూడా ఉండాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు దా దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. గండిక్షేత్రం లోని కార్యాలయం నందు డిప్యూటీ సీఎం ఫోటో లేకపోవడంతో ఆయన రెండు రోజుల క్రితం గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, దేవస్థాన ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ ల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం ఫోటో కూడా గోడకు తగిలించాలని వారికి తెలిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించడంతో శుక్రవారం జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో గండిక్షేత్రం లోని కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటోను స్వయంగా దాసరి రవిశంకర్ గోడకు తగిలించారు. దీంతో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయం పై స్పందించిన ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, చైర్మెన్ కావలి కృష్ణ తేజ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, బుక్ లెట్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో లేకపోవడం పట్ల జనసేన సైనికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని మండిపడ్డారు. వెంటనే కరపత్రాలలో, బుక్ లెట్ లలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో ముద్రించాలని దాసరి రవిశంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాష, వెంకట రమణ, లక్ష్మి నారాయణ, రమణయ్య , రామాంజనేయులు, లక్ష్మి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - సీఐ టి.నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటి గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని సీఐ టి.నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, యాంటి డ్రగ్స్, యాంటి సోషల్ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, గేమింగ్ యాప్ ల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని, యాంటీ డ్రగ్స్ నిషేధంపై, యాంటీ సోషల్ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలను వెల్లడించారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకెళ్లాలని, మంచి విజయాలతోనే ఉన్నతమైన స్థాయికి చేరుకోగలమని, వీటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివమునెమ్మ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభూమి



## సెల్ టవర్ ను ఏర్పాటు చేయాలని కోరిన కాటంరాజు దేవస్థానం కమిటీ బీసీ సంఘం నాయకులు పి ఎల్ పి యాదవ్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం బిఎస్ఎన్ఎల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి ని కలిసి శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద వారి యొక్క సెల్ ఫోన్ టవర్ ను ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థిస్తూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ప్రతి గురు ఆదివారాల్లో సుమారు 500 మంది పైగా భక్తులు తమ మొక్కలు తీర్చుకునేందుకు ఆలయ పరిసరాలకు వచ్చి ఉంటున్నారని అక్కడ సిగ్నల్ లేని కారణంగా ఎలాంటి విపత్కరమైన పరిస్థితులు ఉన్న అత్యవసరమైన పరిస్థితులు వచ్చిన సెల్ఫోన్ లేని కారణంగా సమాచారాన్ని ఇతర ప్రాంతాల వారికి చేరవేయడం అత్యంత ఇబ్బందికరంగా ఉందని కాటంరాజు తిరుణాల సందర్భంగా గాని కార్తీక మాసం సందర్భంలో గానీ లక్షలాదిగా వస్తున్నటువంటి ఆంధ్ర తెలంగాణ తమిళనాడు కర్ణాటక ప్రాంతాల భక్తులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని గతంలో మార్కాపురం సబ్ కలెక్టర్ కి వినతిపత్రాన్ని సమర్పించి ఉన్నామని కావున తమరు దయవుంచి సెల్ఫోన్ టవర్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం అయినది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ కమిటీ కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ ఉన్నారు

## విద్యార్థి దశ నుంచి పిల్లలు దాన గుణం అలవర్చుకోవాలి: సర్పంచి మురగయ్య

ప్రజా భూమి ,రామచంద్రపురం



విద్యార్థి దశ నుంచే పిల్లలు దాన గుణాన్ని, ఇతరుల పట్ల సేవా భావాన్ని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం పట్ల గౌరవం పెంపొందించుకోవడం అలవర్చుకోవాలని రామచంద్రపురం మండలం రాయలచెరువు గ్రామ పంచాయతీ సర్పంచ్ మాదాసు మురగయ్య అన్నారు. శుక్రవారం రాయలచెరువు ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన తణుకు మునిరాజు కుటుంబ సభ్యులు విద్యాసామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా వీరు పాఠశాలకు విద్యా సామాగ్రి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెరగాలంటే అది ఒక విద్యుతోనే సాధ్యమవుతుందని చెప్పారు. పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడినప్పుడు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కన్నా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మొట్టమొదటిగా ఆనందపడతారని చెప్పారు. దాత మునిరాజులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులను గుర్తించుకొని చక్కగా చదువుకోవాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునికృష్ణారెడ్డి ఉపాధ్యాయులు మైథిలి, కృష్ణమ్మ, లోకేశ్వరి, జనార్ధన్, మధు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ ని కలిసిన ఎస్ వి డైరీ ఫారం వర్కర్స్ అసోసియేషన్

ప్రజా భూమి, తిరుపతి



తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యులు,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని శ్రీ వెంకటేశ్వర డైరీ ఫారం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యానాద్ రెడ్డి, మునిరత్నం, సత్యనారాయణ, రవి, మల్లికార్జున, సుధాకర్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి తుడా చైర్మన్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. డైరీ పారం లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను దివాకర్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని వచ్చారు. టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు తోను పాలకమండలి సమావేశంలోనూ మీ సమస్యలను చర్చించి పరిష్కరానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## బాల సుబ్బయ్య కాలనీలో కుంటలను తలపిస్తున్న రోడ్లు

ప్రజాభూమి మార్కాపురం



మార్కపురం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీలోనీ బిలాల్ మస్జిద్, ఎదురుగా ఉన్న వీధిలోరోడ్లు కుంటలను తలపిస్తున్నాయి. చిన్న పాటి వర్షానికి ,రోడ్డు మీదకు, రావాలన్నా,మసీదుకు వెళ్లాలన్న చుట్టూ తిరిగి రావాలి,పిల్లలు స్కూల్ బస్ ఎక్కడానికి, చాల ఇబ్బందులు పడుతున్నారు అదికారులూ , ఈ సమస్యను తక్షణమే రోడ్డు వెయ్యాలని మునిసిపల్ అధికారులను స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే సతీమణి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి సతీమణి శ్రీమతి వసంత లక్ష్మి తర్లుపాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 5 మంది పేషెంట్లకు వారి ఇంటికి వెళ్లి సీఎం సహాయనిది చెక్కులు అందజేశారు.సీఎం సహాయ నిది చెక్కులు పొందిన వారిలో, తర్లుపాడు గ్రామానికి చెందిన కోలగట్ల రామకోటి రెడ్డి గారికి 34,500 రూపాయలు, చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోటపాటి లోకేశ్వర్ రెడ్డిరికి 24,360 రూపాయలు, కలు జువ్వలపాడు గ్రామానికి చెందిన సిరిపురపు కోటయ్య కి 71,900 రూపాయలు, మేకల వారి పల్లి గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు కి 81,662 రూపాయలు, బుడ్డ పల్లి గ్రామానికి చెందిన బండారు లక్ష్మి కి 30,700 రూపాయల చెక్కులు అందజేశారు మొత్తంగా ఈ రోజు 2,42,823 రూపాయల చెక్కులు అందించారు.

## మంచికల సుగుణమ్మని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ నందు కొనకనమిట్ల మండలం గనివేనిపాడు గ్రామానికి చెందిన మంచికల సుగుణమ్మ కాలు ఆపరేషన్ చేయించుకొని హాస్పిటల్ లో ఉండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు సుగుణమ్మ ని పరామర్శించి డాక్టర్ లకు మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది..

## శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు తప్పని తిప్పలు.!

ప్రజాభూమి, చంద్రగిరి:

శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టు మార్గాన తిరుమలకు నడిచి వెళ్లే భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. టీటీడీ నిబంధనలు, టోకెన్ల పంపిణీలో మార్పులు, భక్తులకు అవగాహన లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి.శ్రీవారి మెట్టు మార్గంలో మొదటి చెకింగ్ పాయింట్ వద్ద ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉంది. వాటర్ బాటిళ్లకు అనుమతి లేదు.భక్తులు తమ కుటుంబ సభ్యులతో సెల్ఫీలు,ఫోటోలు తీసుకోవడంపై సెక్యూరిటీ సిబ్బంది నిషేధంవిధిస్తున్నారు. చిన్నపిల్లలతో వెళ్లేకుటుంబాలకు ఈ నిబంధనలపై ముందస్తు సమాచారం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో శ్రీవారి మెట్టు వద్ద నడచి వెళ్ళు భక్తులకు టోకెన్లు ఇచ్చేవారు. అయితే, ఆటో డ్రైవర్ల అధిక వసూళ్ల కారణంగా రెండు నెలల క్రితం టోకెన్ల పంపిణీని అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్‌కు మార్చారు.ఈ మార్పుపై సరైన అవగాహన లేకపోవడంతో, శ్రీవారి మెట్టుకు చేరుకున్న భక్తులు దర్శనం కోసం



తీవ్రంగా శ్రమిస్తున్నారు.అలిపిరి భూదేవి కాంప్లెక్స్ నుండి శ్రీవారి మెట్టుకు ఆటోల రాకపోకలు భారీగా ఉన్నప్పటికీ, టోకెన్ల మార్పు భక్తులకు కొత్త సమస్యను సృష్టించింది.సమస్య చిన్నదైనప్పటికీ, సరైన పరిష్కారం చూపకపోవడం వల్ల ఇది పెద్ద సమస్యగా మారి భక్తులనుతీవ్రఇబ్బందులకు గురిచేస్తోంది.టీటీడీ అధికారులు ఈ సమస్యలపై దృష్టి సారించి, భక్తులకు సరైన సమాచారం అందించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.శ్రీవారి మెట్టు మార్గంలో చిన్న పిల్లలతో వెళ్లే భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు..చిన్న పిల్లలతో కాలి నడకన వెళ్లే భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులుపడుతున్నారుబయటి నీళ్ల పిల్లలకు ఇవ్వలేమని, వారికి సురక్షితమైన తాగునీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భక్తులు దేవుడి ఫోటోలు తీయకపోయినా, వ్యక్తిగత సెల్ఫీలు లేదా ఫోటోలు తీసుకోవడంపై సెక్యూరిటీ సిబ్బంది అభ్యంతరం చెబుతున్నారని భక్తులు వాపోతున్నారు.తిరుపతి నుంచి ఆటోల రద్దీ పెరిగిందని, టోకెన్ల పంపిణీ కేంద్రం మారిన నేపథ్యంలో ఆటోల కోసం అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని శ్రీవారి భక్తులు ఆవేదన చెందుతున్నారు.



## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదు -కార్యకర్తలు అధైర్య పడవద్దు.. అండగా ఉంటా

### -ఏకపక్షంగా సస్పెండ్ చేయడం బాధాకరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశించిన నియమావళి ప్రకారం పని చేశానే తప్ప ఎక్కడా పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని ఇటీవల వైకాపా నుండి సస్పెండ్ గురైన మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తన అనుమాయులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం శ్రమించానన్నారు. హిందూపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దీపిక, నాయకుల మధ్య అసెంబ్లీ ఎన్నికల అనంతరం సయోధ్య లేకపోవడంతో కొందరు నాయకులను వ్యతిరేకించానే తప్ప పార్టీని ఎన్నడూ వ్యతిరేకించ లేదని తెలిపారు. అలాంటి తరుణంలోఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉన్నఫళంగా పార్టీ నుండి సస్పెండ్ చేయడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వైకాపా పార్టీ ఆవిర్భావమైన వెంటనే దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్,ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఉన్న అభిమానంతో కాంగ్రెస్ పార్టీని వీడి వైయస్సార్ సిపి లో చేరి స్వర్గీయ చౌళూరు రామకృష్ణారెడ్డి తో కలిసి మొట్టమొదటిసారి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేస్తూ అప్పటి టిడిపి ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేశామన్నారు. పార్టీ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయడంతో పాటు సొంత పనులు వదులుకొని శ్రమించామని, అయితే పార్టీకి తాము చేసిన సేవలకు గుర్తింపుగా సస్పెండ్ బహుమానం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సమన్వయకర్తకు నాయకుల మధ్య ఉన్న విభేదాలు సరి చేయాల్సింది పోయి ఏకపక్ష నిర్ణయాలతో ఇద్దరి కౌన్సిలర్లను, ఇద్దరి మాజీ సమన్వయకర్తలను, ఇద్దరి నాయకులను సస్పెండ్ చేయడం భావ్యం కాదన్నారు. సమన్వయకర్త అందరిని కలుపుకొని పోయి ఉంటే 6 మంది కౌన్సిలర్లు ఉన్న టిడిపికి మున్సిపల్ చైర్మన్ పదవి పోయేది కాదని తెలిపారు. సమన్వయకర్త అసమర్థత వల్లే అత్యధిక శాతం ఉన్న వైసీపీకి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు,షజడ్పీటీసీలు, నాయకులు దూరమయ్యారన్నారు. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ, 12 ఏళ్లుగా వైసీపీలో పనిచేసిన తనను సస్పెండ్ చేసి ప్రమోషన్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. నిస్వార్థంతో పైసా ఆశించకుండా వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేశానని, ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా పార్టీ లైన్ దాటలేదని పేర్కొన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకుల అభిప్రాయం మేరకే వైయస్సార్ జయంతి వేడుకలను నిర్వహించామన్నారు. పార్టీ పెద్దలు ముందు చూపు లేకుండా ఇంత నెట్ వర్క్ ఉన్న తనను సస్పెండ్ చేయడం బాధాకరమని అన్నారు.కార్యకర్తలకు నిరంతరం అండగా నిలబడతానని, ఎవరూ భయపడనవసరం లేదంటూ నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. సస్పెన్షన్ పై పార్టీ పెద్దలు మరోసారి పునరాలోచించి సరైన న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంలో కాంగ్రెస్నాయకులు మూడో వార్డు పరిధిలో గల సుందరయ్య కాలనీ సందర్శించారు అక్కడ ప్రజలను అడిగి వాళ్ళ యొక్కసమస్యలనుతెలుసుకున్నారు అయితే ఎక్కడ ఆ కాలనీ ఏర్పడి 24 సంవత్సరాలు అయిన ఇప్పటికీ సరైన రోడ్డు లేవని తాగునీటి వసతిలేదనిఇప్పటివరకు ఇళ్ల పట్టాలు మంజూరు కాలేదని అక్కడ ప్రజలు వివరించారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను తీర్చాలని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రిహానాబాను జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని తర్లుపాడు మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్ మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గమ్మ దేవాలయానికి సంబంధించినవివాదం నేటితో పూర్తిగా సద్దుమణిగింది..!

ప్రజాభూమి ,చంద్రగిరి

చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం వద్ద గలశ్రీ కనకదుర్గమ్మ దేవాలయానికి సంబంధించినవివాదంచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో వివాదం సద్దుమణిగినట్లు తెలిసింది."శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం మాది కాదు, మనది %-% మన అందరిదీ" అని సింగుల వర్గం ప్రకటించింది. గ్రామస్తులు, సింగులు ఒకే మాటపై నిలబడటంతో సమస్య పరిష్కారమైంది.తమ వర్గంలో కొందరి స్వార్థ ప్రయోజనాలే ఈ ఆలయ వివాదానికి కారణమని సింగులు స్పష్టం చేశారు.నేటి నుంచి ఐదు రోజులపాటు అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఇరువర్గాలువారు సిద్ధమయ్యాయి. 'మేము, గ్రామస్తులం కలిసి ఐదు రోజులపాటు జరిగే అమ్మవారి ఉత్సవాలను ఘనంగాజరుపుకుంటాము"అనిఇరువర్గాలు వారు ప్రకటించారు.ఈ సమస్యగత ఆరు నెలలుగా చంద్రగిరిలో నెలకొన్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ వివాదంనేటితో సద్దుమణిగింది.జె కె రాజేష్ సింగ్,జి. నందు సింగ్,జె పి గాంధీ సింగ్,జె పి వినోద్ సింగ్,జె పి పవన్ సింగ్ వంటి సింగుల ప్రతినిధులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు సమక్షంలో ఇరువర్గాల మధ్య ఒప్పంద పత్రం కుదిరింది. "శ్రీ కనకదుర్గమ్మ ఆలయం మాది కాదు, మనది %-% మన అందరిదీ" అని సింగులు ప్రకటించారు. ఈ మాటలు గ్రామస్తులలో సంతోషాన్ని నింపాయి. ఈరోజు శుక్రవారం నుండి మంగళవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న అమ్మవారి ఉత్సవాలను గ్రామస్తులతో కలిసి ఘనంగా జరుపుకుంటామని సింగులు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ నిర్ణయానికి అంగీకరించారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమర్ధవంతమైన నిర్ణయంతో



అమ్మవారి ఆలయ వివాదం పరిష్కారం...చంద్రగిరి మండలం, శ్రీనివాసమంగాపురం నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అమ్మవారి ఆలయంపై చెలరేగిన వివాదం ఎట్టకేలకు సద్దుమణిగింది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవ, సమర్థవంతమైన జోక్యంతో ఈ సమస్య సామరస్యంగా పరిష్కారమైంది అని గ్రామస్తులు తెలిపారు. సింగుల వర్గం, స్థానిక గ్రామస్తుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఎమ్మెల్యేనాని తగ్గించి,ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్నికనుగొనడంలో కీలక పాత్రపోషించారు. ఇకపై సింగులు మరియు గ్రామస్తులు కలిసిమెలిసి అమ్మవారికి పూజలు నిర్వహించుకుంటామని గ్రామస్తులు సంతోషంగా ప్రకటించారు. ఎటువంటి సమస్యలు లేకుండా, సామరస్య పూర్వకంగా ఈ వివాదాన్ని పరిష్కరించినందుకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృషిని గ్రామ ప్రజలు, పెద్దలు అభినందించారు.

## తిరుపతి ప్రెస్ క్లబ్ మరమ్మతులకు సహాయాసహకారాలు..

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

ప్రజాభూమి, తిరుపతి

తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ ప్రెస్ క్లబ్ భవన రేనోవేషన్ చేపట్టింది. ప్రెస్ క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రెస్ క్లబ్ విచ్చేసి పనులను పరిశీలించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి,సెక్రెటరీ బాలచంద్ర లు ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న పనులను వివరించారు. ప్రెస్ క్లబ్ లో డయాస్ (స్టేజి) నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. మీడియా మిత్రులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో





పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677